విజయవాడలో నీటి సర
ఫరా అభివృద్ధి సమస్య:
వివిధ పథకాల పరిశీలన
—5 వ పే.

ఆంధ్రపత్రిక

గోదావరి ఆనకట్టు పట్టర్ల
ఎత్తు రెట్టింపు చేయాలని
వ్యవసాయదార్లసభవిజ్ఞప్తి
—6 వ పే.

THE ANDHRA PATRIKA · MADRAS. సంపుటం 41. సంచిక 138 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శుక్రవారం 20-8-1954 Reg. No.M. 1118 6 పేజీలు వెల 1 అణా.

పోర్చుగీస్‌వారి నిరర్థక పరతులకు భారతప్రభుత్వ నిరాకరణ

స్థావరాల భవిష్యత్తుపై చర్చ కూడదనే వాదనకు అసమ్మతి: లస్సన్‌కు సమాధానం

తటస్థ పరిశీలనను మాత్రమే చర్చించడం

కాల్వల తగాదాపై కరాచీలో చర్చలు

రాష్ట్ర ముఖ్యమంత్రులతో సమాలోచనలు

కరాచీ, ఆగస్టు 18: ఇండియా పాకిస్థానులమధ్య కలిగిన కాలువనీటి వివాదాల వివిధాంశాలనుగురించి పశ్చిమ పాకిస్థాన్ ముఖ్యమంత్రులు పాకిస్థాన్ మంత్రివర్గంతో నేను ఇక్కడి బ్రాథమిక చర్చలు జరిపాను. తూర్పు పాకిస్థాన్ ఆహారపరిస్థితికూడా చర్చింపబడింది.

కాలువనీటి తగాదాలనుగురించి చర్చించేటందుకు నీటి త్వరలో నే తిరిగి సమావేశం కావచ్చును.

నిష్ప్రయోజనమని స్పష్టీకరణ

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

న్యూఢిల్లీ, ఆగస్టు 19: పోర్చుగీసు ఇండియా సమస్యపై ఇండియా, పోర్చుగల్ ప్రభుత్వాలమధ్య జరిగే చర్చలలో ఆ వలసలపై పోర్చుగీస్ సార్వభౌమత్వాన్ని గురించి చర్చించరాదన్న పోర్చుగీసు ప్రభుత్వ వైఖరివల్ల, భారతప్రభుత్వం తన అసమ్మతిని తెలియజేసింది. పోర్చుగల్ తన వైఖరి స్పష్టపరుస్తూ మొన్న భారతప్రభుత్వానికి లేఖ అందజేసినమీదట భారతప్రభుత్వం తన అసమ్మతిని తెలియపరచింది.

ఇండియాలోని ఈ వలసలపై పోర్చుగీస్ సార్వభౌమత్వాన్ని భారతప్రభుత్వం, ఎన్నడూ గుర్తించలేదనీ, ఇవి తాత్కాలికంగా పోర్చుగల్ అధీనంలో వుంటూఉన్నట్లుగానే పరిగణించిందనీ, ఈ సందర్భంలో భారతప్రభుత్వం స్పష్టపరచింది.

ఈ దృష్ట్యా, కేవలం పరిశీలకసంఘ నియామకంగురించిమాత్రమే చర్చలు జరపమన్నట్లు కలిగే ప్రయోజనమేమీ ఉండదనీ, అందువల్ల, అన్ని సమస్యలతోపాటు, యీ వలసలపై అధికారాన్ని ఇండియాకు శాంతియుతంగా బదిలీచేసే విషయంకూడా సంప్రతించడానికి పోర్చుగల్ సిద్ధపడినట్లయితే నే, భారతప్రభుత్వం చర్చలకు ఉపక్రమించగలదనీ భారతప్రభుత్వం పోర్చుగల్ ప్రధానమంత్రి సాలజార్‌కు స్పష్టంగా తెలియజెప్పగలదని తెలుస్తోంది.

పోర్చుగీసు రాయబారి స్పష్టీకరణ

ఇండియాతో పోర్చుగల్ జరుపనున్న చర్చలలో, ఇండియాలోఉన్న పోర్చుగీసు వలసలపై పోర్చుగల్ సార్వభౌమత్వానికి సంబంధించిన ఏ అంశాలూ ప్రస్తావనకు రాకూడదని తాను గట్టిగా నిశ్చయించుకున్నామనీ అది ఎన్నడూ మార్చుకోమనీ అమెరికాలోని పోర్చుగీసు రాయబారి నేడు న్యూయార్క్ టైమ్సు అనే పత్రికకు వ్రాసిన లేఖలో స్పష్టపరచారు.

గోవాలోనికైస్తవమతచిహ్నాలపరిరక్షణకు ఇండియా హామీఇస్తే, పోర్చుగల్ పట్టుదల సడలి, వలసలపై అధికారం బదిలీచేసే విషయమై చర్చలకు సిద్ధమవవచ్చునంటూ, ఇటీవల న్యూయార్క్ టైమ్సు వేసిన సూచనను ఖండిస్తూ యీ రాయబారి ఇవాళ పై లేఖ వ్రాశాడు. తమ వైఖరి మారలేదు కాదని యీయన స్పష్టపరచారు.

ఇండోనీసియా ఖండన

ఇది ఇలాఉండగా, గోవా సమస్యపై పోర్చుగల్‌ను 13 దేశాలు సమర్థిస్తున్నాయంటూ ఆగస్టు 13 వ పోర్చుగల్ అధికార వార్తాసంస్థ ఒక పట్టికప్రకటించింది.

ఆ పట్టికలో పేర్కొనబడిన దేశాలలో ఇటలీకి బర్మా, డెన్మార్కు ప్రభుత్వాలు, ఆ ప్రకటనను ఖండించాయి. ఇవాళ ఢిల్లీలో ఇండోనీసియా రాయబారికూడా ఆ ప్రకటనను ఖండిస్తూ, తాము పోర్చుగల్‌కు ఏ మాటా ఇవ్వలేదనీ, వలస విధానంపట్ల ఇండోనీసియా వైఖరి ఎట్టిదో ప్రపంచమంతటికి తెలుసునని ఒక ప్రకటన చేశారు. ఇండోనీసియా అధ్యక్షుడు ఆగస్టు 17వ

(3 వ పేజీ చూడుడు)

సయాం ప్రతినిధిక సమితి అధ్యక్ష పదవి

దక్షిణ అమెరికా రాజ్యాలతోడ్పాటు: ఆసియా రాజ్యాల పలుకుబడి అభివృద్ధి

[పి. టి. కృష్ణయ్య సర్వీస్]

యునైటెడ్ నేషన్స్, ఆగస్టు 18: వచ్చే తిలో ఆసియారాజ్యాల పలుకుబడి రోజురోజుకు పెరుగుతున్నది.

ఏడుతి అధ్యక్షుడు పదవికి తాయ్ ప్రతినిధి వాన్ వైథయకోన్ అభ్యర్థిత్వాన్ని బలపర్చడానికి లాటిన్ అమెరికా రాజ్యాలు నిర్ణయించుకున్నాయి. ఈ రాజ్యాల ఓట్లు 20. ఆసియా అరబ్ రాజ్యాల ఓట్లు 14, అమెరికా ఓటు ఒకటి, వీటితో ఈయన నెగ్గుతాడనే అంతా అనుకుంటున్నారు.

ఇది బలోపేతం రాజ్యాలవారికి కొంచం కంటకరంగా వుంది. యీందు చేతనడమే ఈపదవి ఇండియా వారికి కూడు పోర్లున్నా, బలోపేతవారికి ఒక్కవారి మాత్రమేనున్నూ లభించింది.

సమితి అధ్యక్షుడుపదవి విషయంలో నేగాక, భద్రతాసంఘం విషయంలో ఇంతకంటే తొక్కువ పలుకుబడి యీ బలోపేత రాజ్యాలు ప్రదర్శించినట్లు కనిపిస్తున్నది. వచ్చే సమితిసమావేశంలో యీ సంఘంలో ఆసియారాజ్యాల ప్రాతినిధ్యాన్ని గురించి కదపడానికి గట్టి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ప్రయత్నం ఫలిస్తే అది కూడా బలోపేత రాజ్యాల ఆశలకు దెబ్బ తగులుతుంది.

భద్రతా సంఘంలో వున్న 11 స్థానాలను రిక్తత్వ పక్షాల స్థానాలు. మిగిలిన ఆరు స్థానాలను ఆయా రాజ్యాల మధ్య పంచడాన్నిగూర్చి శాస్త్రీయపద్ధతిలో సమావేశంలో ఒక మాట అనుకున్నారు. ఆ స్థానాలను స్థానాలవారీగా పంచాలనుకున్నారు. ఆ ఏర్పాటు ఇట్లా వుంది: దక్షిణ అమెరికా రెండు స్థానాలు; బ్రిటిషు కామన్‌వెల్తుకు ఒకటి; మధ్య ప్రాచ్యానికి ఒకటి; పశ్చిమ బలోపాకు ఒకటి, తూర్పుబలోపాకు ఒకటి, ఇక యీ ఏర్పాటు నుబట్టి ఆసియా రాజ్యాలకు యీ సంఘంలో సభ్యత్వం లభించాలంటే బ్రిటిష్ కామన్‌వెల్తుకు ఇచ్చినస్థానంకూడాలభించాలి. అందులో ఇండియా, పాకిస్థాన్‌లు తప్ప మరో ఆసియా రాజ్యం సమితిలో సభ్యత్వం వున్నది లేదు. అందువల్ల యీ రెండింటిలో దేనికో ఒకదానికి అది లభించాలి. ఇప్పుడు యీ కామన్‌వెల్తు స్థానం న్యూజిలాండ్ చేతుల్లో వుంది.

ఈ అన్నింటివల్ల తేలుతున్నదేమంటే యీ భద్రతా సంఘంలో ప్రస్తుతం ఛాంగ్‌కైషేక్ వైవాకుతప్ప మరో ఆసియాప్రతినిధి లేకుండా పోతున్నాడు. అంతేకాక బర్మా, ఇండోనీసియా, తాయ్‌లాండ్, ఆదిగాగల ఆసియా దేశాలకు యీ సంఘంలో ఇప్పుడువున్న ఎన్నాట్ల ప్రకారం సభ్యత్వం లభించే అవకాశమే లేదు.

కాబట్టి ఇప్పుడువున్న యీ స్థితిని మార్చాలన్నభావం భారతప్రధాని సమితి సంఘాల్లో ఆసియాకు తక్కువగా ప్రాతినిధ్యం మాత్రమే లభిస్తున్నదని విమర్శించేవి అనంతరం మంచి ఆరంభమయింది. యీమధ్య ప్రపంచయోద్ధల మహాసభ వాషింగ్టనులో జరిగినప్పుడు పాకిస్థాన్ ప్రతినిధి ఇదేవిషయాన్ని గూర్చి ఒక తీర్మానాన్ని ప్రతిపాదించగా, ఆసభవారు దాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ విషయాన్ని ఇటు కెలుపుతూ వుండటానికి అర్థాలు పొడుతూ, ఇక్కడివారు యీ సారి సమితి సమావేశంలో ఆసియాసమస్యలుకూడా తీవ్రంగా పనిచేస్తాయని వ్యాఖ్యానిస్తున్నారు.

బ్రిటన్‌లో విమాన నిర్మాణానికి అమెరికా సహాయం

వాషింగ్టన్, ఆగస్టు 18: బ్రిటన్‌లో యుద్ధ విమానాల నిర్మాణానికి అమెరికా కాంగ్రెస్ రెండు సభలవారున్నూ 85 మిలియనుల డాలర్లను కేటాయించడానికి ఆమోదించారు.

"ప్రపంచంలో వలస రాజ్యాధిపత్యానికి రోజులు తీరినవి"

ఇండోనీషియా పార్లమెంటులో సమితి అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మి ఉద్బోధ

జకార్తా, ఆగస్టు 18: "అధికార వ్యామోహ రాజకీయాలకూ, వలస విధానానికీ కాలం తీరిపోయింది. ప్రజలందరికీ సమాన హక్కులు, స్వయం నిర్ణయాధికారం కావాలనే కాంక్ష ఈనాడు ప్రపంచ ప్రజలందరిలో ప్రస్ఫుటమవుతూ, వారిని ముందుకు నడిపించే బలబలవత్తర శక్తిగా పరిణమించింది," అని శ్రీమతి విజయలక్ష్మి ఇండోనీషియా పార్లమెంటులో ఉపన్యసిస్తూ ఉద్ఘోషించారు.

ఔచిత్యం వహించివున్న జీవితం పలుకుబడి, ప్రభావాలకు తొత్తిగా ఏర్పడిన అవధులను గ్రహించాలి. ఏ ఒక్క దేశపు లేదా జాతియొక్క భవితవ్యాన్నే కాక యావన్మానవాళికి పుభవితవ్యాన్ని నిర్ణయించే నిర్ణయాలు చేయటంలో ఆసియావాసులైనమనపై ఒక ప్రత్యేకబాధ్యత వున్నది. మనం పూర్వాలూ, పిర్యలూ, అందుచేత యావత్ప్రపంచానికి ఎరాలకూ అనుగుణంగా వుండాలిగాని, ప్రపంచంలో ఏ ఒక భాగానికో కాదు. అని ఆమె అన్నారు.

ఇండోనీషియా ప్రధాని, ఇతర మంత్రులూ, రాజ్యతంత్రోద్యోగులూ ఆమె ఉపన్యసిస్తూండగా సభలో వుండి శ్రద్ధగా ఆలకించారు.

రెవిన్యూ మంత్రి: ఉపముఖ్యమంత్రి

టెలిఫోన్ గోష్ఠిలో సంఘటన

కర్నూలు, ఆగస్టు 19: ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు ఇటీవలనే రెవిన్యూమంత్రి కోటిరెడ్డిగారివద్దకు రాయబారం పెట్టిన సంగతొకటి ఇప్పుడే బయటపడ్డది.

ఈనాంరైతుల రక్షణకోసమ్ము వెంటనే ప్రచురింపవలసిన అవసరం నొక్కివెప్పడానికిగాను ఆంధ్రప్రదేశ్ రైతు కాంగ్రెసు ప్రతినిధులు ఇటీవల కర్నూలు వచ్చారు. వారు ఉపముఖ్యమంత్రిని కలుసుకొన్నారు. పరిస్థితి యేమిటో గట్టిగా తెలుసుకొందామని ఉపముఖ్యమంత్రి రెవిన్యూమంత్రికి ఫోన్ చేశారు. కాని "డిప్యూటీ" అనేమాట ఫోన్‌లో వినరాగానే "ఓ... డిప్యూటేషన్.... అయితే అరగంట ఆగి రండి" అని రెవిన్యూమంత్రి అన్నట్లు వినిపిస్తుంది.

అంటే ఆ రాయబారివర్గానికి నాయకత్వం వహించిన ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు వచ్చి రెవిన్యూమంత్రి వద్దకు తీసుకువెళ్ళారు. తత్ఫలితంగానే బిల్లు ప్రకటించబడింది. (స్వ. వి)

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం

ఆంధ్రప్రభుత్వ అభ్యర్థన

కర్నూలు, ఆగస్టు 19: ఆంధ్రకు వచ్చినప్పుడు మీరిలనిర్ణయించుకొన్న వ్యవస్థీకరణే ఏమో అయిదు రోజులు ఎక్కువగా ఆంధ్రలో ఉండి వలసిందిగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘాన్ని ఆంధ్రప్రభుత్వం అభ్యర్థించింది.

ఈనాంరైతుల రక్షణకు త్వరలో ఆర్డినెన్సు అమలు జరిగే అవకాశం

మంత్రివర్గ సమావేశంలో పరిశీలన: అక్టోబరు 29-న అసెంబ్లీ సమావేశం

జిల్లాబోర్డుల కాలపరిమితి పొడిగింపుకు కూడా ఆర్డినెన్స్: ఉపముఖ్యమంత్రి సూచన

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

కర్నూలు, ఆగస్టు 19: ఈనాంరైతుల రక్షణకూ, ప్రస్తుతం అమలులోవున్న జిల్లాబోర్డుల పరిపాలనా నిర్వహణ వ్యవస్థలను సెప్టెంబరు 30 వ తేదీ తరువాతికూడా అమలులో ఉంచడానికి ఆంధ్రప్రభుత్వం ఆర్డినెన్సులను అమలుజరపవచ్చు.

అక్టోబరు 29 వ తేదీన ఆంధ్రశాసనసభను సమావేశపరచాలని నిన్న రాత్రి మంత్రులు చేసిన నిర్ణయం ఫలితంగా ప్రభుత్వం యీచర్య తీసుకొనవలసివస్తున్నది.

ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన యీమంత్రుల ఇష్టాగోష్ఠి సమావేశంలో ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న మంత్రితిమ్మారెడ్డిగారు మినా మిగతా మంత్రులందరూ పాల్గొన్నారు. ఆ సమావేశం మరుతువాత ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు పత్రికా విశేషాలతో మాటలాడుతూ సెప్టెంబరు ఆరవ తేదీ నుంచీ ఫజలీ ఆలీ కమిషనువారు ఆంధ్రలోని కొన్ని పట్టణాలలో కొన్ని రోజులపాటు పర్యటించనున్నారు కనుకనూ, ఆ తరువాత దసరా, దీపావళి పండుగలు వస్తున్నవి కనుకనూ, యీ ముఖ్యమైన పండుగలుముగ్గి రాకుండే వుండేటట్లుగా శాసనసభా సమావేశం తేదీ నిర్ణయించబడిందని అన్నారు.

ఈనామ్ రైతుల రక్షణకూ, ప్రస్తుతం అమలులో ఉన్న జిల్లాబోర్డుల పరిపాలనా నిర్వహణ వ్యవస్థలను శాసనసభా సమావేశంలోగానూ అమలులో ఉంచడానికి ప్రభుత్వం ఆర్డినెన్సులను అమలుజరపవన్నట్లు శ్రీ సంజీవరెడ్డిగారు సూచించారు.

యీ సమావేశానికి పోలీసు యిన్స్పెక్టర్ జనరల్ సుకూడా పిలిపించారు. రాష్ట్రంలోని శాంతిభద్రతల పరిస్థితి అయిన ఎరుకపరచారని అనుకొంటున్నారు.

శ్రీ వేంకటేశ్వర విశ్వకళాపరిషత్తు ప్రారంభోత్సవ కార్యక్రమం గురించి తుది నిర్ణయాలు చెయ్యడానికిగాను మంత్రులు ఈ వేళ సుధ్యాహ్నంకూడా సమావేశం కానున్నారు. తిరుపతి విశ్వవిద్యాలయం బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం కింపటినెల 19-వ తేదీన నేవచ్చినా ఇంతవరకు ఆ విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలరు, రిజిస్ట్రారుల నియామకం జరగలేదు. ఆ విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవంజరగవలసిన తేదీకూడా మూడు నాలుగు రోజుల క్రిందటనే నిర్ణయమయిందన్న విషయం పాఠకులకు తెలిసిందే.

యీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు పదవికి గాను విద్యాశాఖ సీనియర్ ఉద్యోగులలో ఎవరికో ఒకరిని శాశ్వతంచే పరిస్థితిలో ఆంధ్ర ప్రభుత్వం ఇంతవరకూ లేదని తెలిసింది.

ఏమైనప్పటికీ ఈవేళ సుధ్యాహ్నం జరుగనున్న మంత్రుల సమావేశంలో యీకొత్త విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం గురించి తుది నిర్ణయాలు చేయనున్నారు.

వైద్య పేర్కొనబడిన అర్డినెన్సులను గురించీ, ఇతర వ్యవహారాలను గురించీ నిర్ణయాలు చెయ్యడానికిగాను, మంత్రివర్గం యీ నెల 25 వ తేదీన సమావేశం కానున్నదని ఇప్పటి కార్యక్రమాన్ని బట్టి తెలిసింది.

మరి ఒకటి రెండు చోట్ల జరిగే సూచన

కర్నూలు, ఆగస్టు 19: ఈనామ్ రైతులు తమ న్యాయమైన కోర్కెల పరిష్కారానికి గాను విద్యార్థుల సీనియర్ ఉద్యోగులలో ఎవరికో ఒకరిని శాశ్వతంగా నియమించే పరిస్థితిలో ఆంధ్ర ప్రభుత్వం ఇంతవరకూ లేదని తెలిసింది.

ఏమైనప్పటికీ ఈవేళ సుధ్యాహ్నం జరుగనున్న మంత్రుల సమావేశంలో యీకొత్త విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం గురించి తుది నిర్ణయాలు చెయ్యనున్నారు.

వైద్య పేర్కొనబడిన అర్డినెన్సులను గురించీ, ఇతర వ్యవహారాలను గురించీ నిర్ణయాలు చెయ్యడానికిగాను, మంత్రివర్గం యీ నెల 25 వ తేదీన సమావేశం కానున్నదని ఇప్పటి కార్యక్రమాన్ని బట్టి తెలిసింది.

మరి ఒకటి రెండు చోట్ల జరిగే సూచన

కర్నూలు, ఆగస్టు 19: ఈనామ్ రైతులు తమ న్యాయమైన కోర్కెల పరిష్కారానికి గాను సంజీవరెడ్డిగారు మరి ఒకటి రెండు ప్రాంతాలకు కవులు ద్వారా సత్యాగ్రహం విస్తృతం చేయబడవచ్చునని కృషీకర్ లోక్ పార్టీ వారు పడు గోరు లచ్చన్నగారు సూచించారు.

కార్యక్రమం నిర్ణయించడానికిగాను కృషికార్ లోక్ పార్టీ కార్యవర్గమూ శాసనసభా కృషికర్ పార్టీ కార్యవర్గమూ విజయవాడలో సమావేశ మవుతుందనికూడా లచ్చన్నగారు ఈ వేళ అన్నారు.

ఆంధ్రప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ముసాయిదా బిల్లును పరిశీలించడానికిగాను ఆంధ్రరాష్ట్ర ఈనామ్ రైతుల సంరక్షణసంఘం విజయవాడలో రేపు మధ్యాహ్నం సమావేశ మవుతుందని ఆ సంఘం కార్యదర్శికూడా అయిన లచ్చన్నగారు చెప్పారు.

ఈనామ్ రైతులరక్షణకంటే, ఈనాందారుల రక్షణకే ప్రభుత్వం ప్రకటించిన బిల్లు ఉద్దేశింపబడినట్లు అందులోని అంశాలు సూచిస్తున్నవని ఆయన అన్నారు. ఈ విషయంగురించి ఆయన ఇంకా యిలా చెప్పారు.

"ఈనామ్ రైతుల శ్రేయస్సు దృష్ట్యా పెద్దవా, చిన్నవా చాటి స్వరూపం ఎటువంటిది అనే విషయాలతోనిమిత్తం లేకుండా జమీందారీ రద్దుచట్టంలోని ఎస్టేట్ అనేమాట నిర్వచనంలోకి ఈనాము లన్నింటినీ తీసుకువచ్చే అవకాశమూ, లోగడ ఈనాంరైతుల వద్దనుండి స్వాధీనం చేసుకొనబడిన భూములన్నింటినీ అయా రైతులకు తిరిగిఇచ్చివేసే అవకాశమూ, రైతులను భూములనుంచి వెళ్లగొట్టే విషయంలో కోర్టు విచారణలన్నీ నిలిపివేసే అవకాశమూ, ఇతర అంశాలతోపాటు బిల్లులో కలిపించాలి. ముసాయిదాబిల్లులోని కవులదారు అనే మాటను రైతు అనేమాటగా మార్చాలి. లేకపోతే భూమిహక్కుగురించి గజిబిజీ తిగాదాలు, దావాలు రాగలవు. ఆంధ్రలో సుమారు మూడు వేల ఈనామ్ గ్రామాలున్నవి. వాటిలో సుమారు 1200 ఈనామ్ గ్రామాలు విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలోనే ఉన్నవి."

లచ్చన్నగారు ఈవేళ ప్రజా సోషలిస్టుపార్టీ ప్రతినిధులను కలుసుకొన్నారు.

పాకిస్థాన్ అమెరికా పర్యటన

జనెస్ హెూవర్ ఆహ్వానానికి సమ్మతి

వాషింగ్టన్, ఆగస్టు 18: పాకిస్థాన్ ప్రధాని మహమ్మదాలీ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఆహ్వానంపై అక్టోబరు మధ్యభాగంలో ఇక్కడికి రాగలరని వైట్‌హౌస్ నేడు ప్రకటించింది. అమెరికాలోని ఇతర పట్టణాలను సందర్శించనిపిదప పాకిస్థాన్ ప్రధాని అక్టోబరు 16 వ తేదీన వాషింగ్టన్ చేరుకొని అక్కడ మూడురోజులపాటు ఉంటారు. ప్రభుత్వ అతిథిగా మహమ్మదాలీ అక్కడ బసచేస్తారు. ఇది వైట్‌హౌస్ ఎదురుగా ఉన్నది. అక్టోబరు 18 వ ప్రెసిడెంట్ ఆయనకు విందు చేస్తారు.

1952-53 లో అమెరికాలో పాకిస్థాన్ రాయబారిగా ఆయన ఏర్పరచిన వ్యక్తిగత, అధికారిక స్నేహసంబంధాలని బలపరచుకోనేందుకు, పాక్ అమెరికాలకు సంబంధించిన సామాన్య సమస్యలనుగూర్చి అమెరికన్ ప్రభుత్వోద్యోగులతో చర్చలు జరిపేందుకు ఆయన అమెరికా లాగాలనని వైట్‌హౌస్ ప్రకటించింది.

కృష్ణమీనన్‌కు కేంద్ర మంత్రిపదవి

న్యూఢిల్లీ, ఆగస్టు 19: వి. కె. కృష్ణమీనన్ కేంద్రప్రభుత్వంలో పోర్టుఫోలియోలేని మంత్రిగా నియమించబడ వచ్చునని తెలుస్తున్నది. ఇదిజరిగితే ఇటుపై అంతర్జాతీయ సమావేశాలలో, కృష్ణమీనన్ ఇండియా తరపున పాల్గొనడానికి అవసరమైన ప్రతిపత్తి లభించినట్లేనని ఇక్కడివారు అంటున్నారు. స్వ. వి.

జనాభా అభివృద్ధికంటే ఎక్కువగా ఆహారోత్పత్తి

—ప్రపంచ సంస్థ సమీక్ష

న్యూఢిల్లీ, ఆగస్టు 19. ప్రస్తుతం ప్రపంచంలో జనాభా పెరుగుదలకిన్నా ఆహారధాన్యాల పెరుగుదలే ఎక్కువగా వున్నట్లు ప్రపంచ ఆహారసంస్థవారు నేడు ఒక నివేదికలో తెలియజేశారు.

1954-55 లో గూడా ప్రపంచంలో ఆహార ధాన్యోత్పత్తి ఇదేమాదిరిగా వుండవచ్చునని, లేకపోతే ఇంకా పెరుగవచ్చునని వీరు ఇందులో పేర్కొన్నారు.

ఇండియాలో పంచవర్ష ప్రణాళికసుష్టుగా అమలు జరుగుతున్నదని, వర్షాలు అవ్వి బాగావుంటే వ్యవసాయోత్పత్తి పెట్టుకున్న ప్రమాణాలను అందుకోవచ్చుమేగాక, వాటిని మించికూడా పోవచ్చునని వీరు ఇందులో పేర్కొన్నారు.

యుద్ధకాలంలోను, ఆ అనంతరమున్నూ ఇండియాలో ఏర్పడివున్న క్షామస్థితి పూర్తిగా తొలగిపోయింది. 1953-54 సంవత్సరం పంటలు ఎంతో బాగా పండాయి. వైనాను విడిచి, తక్కిన దూరప్రాచ్య రాజ్యాలలోగూడా పరిస్థితి బాగుపడింది.

ఆగ్నేయాసియా రక్షణ వ్యవస్థ సమావేశం మనిలాలోనే జరపాలని నిర్ణయం

మనిలా, ఆగస్టు 18: ఆగ్నేయాసియా రక్షణవ్యవస్థ సాధారణ సమావేశాలు మనిలాలోనే జరపటం మంచిదన్న ఫిలిప్పీన్స్ సూచనను బ్రిటన్, ఆస్ట్రేలియా అమెరికాలు ఆమోదించాయట.

ఈ విషయాన్ని ఫిలిప్పీన్స్ విదేశాంతరశాఖ ఉపకార్యదర్శి నేడు వెల్లడించారు.

ఆసియా ప్రజలకు స్వయంనిర్ణయ హక్కును ఆ. ఆ. ర. వ్య. ఒడంబడికలో పొందుపరచాలన్న తమ ప్రతిపాదనను ఆయా ప్రభుత్వాలకు పంపిట్లు కూడా ఫిలిప్పీన్సు నిరాకరించకపోతే కార్యాలయం నేడు ప్రకటించింది.

మణిలాలో జరగబోయే సమావేశంలో ఆస్ట్రేలియా ప్రతినిధివర్గానికి విదేశాంగమంత్రి కేసీ నాయకత్వం వహిస్తారని ప్రధాని మెంజీస్ ఇవ్వాళ వెల్లడించారు.

సేనార్ డేగాస్పేరీ మరణం

రోం, ఆగస్టు 19: ఇటలీ మాజీ ప్రధాని సేనార్ డిగాస్పేరీ నేడు తమ 73 ఏట వ్యాధిగ్రస్తంవల్ల మరణించారు.

వ్యవసాయాభివృద్ధి ట్రాక్టర్ల వినియోగం

వ్యవసాయశాఖ కృషి సమీక్ష

కర్నూలు, ఆగస్టు 18: వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాన్ని గురించి రైతులు అర్థి కెలించి ట్రాక్టర్లు వాటిని వినియోగించడానికి కావలసిన బాధ్యతలను తీసుకొనే పద్ధతిలో 69 దరఖాస్తులలో, 1953-54 1954-55 సంవత్సరాలలో 10, 95, 798 రూపాయల ఖర్చును ఆంధ్ర ప్రభుత్వం మంజూరు చేసింది అధికోత్పత్తి ప్రణాళిక ననుసరించి ట్రాక్టర్లు తిదితర సాధనాలను కొనడానికిగాను 1953-54 లో 6, 81, 200 రూపాయలనూ 1954-55 లో పదిలక్షల రూపాయలనూ భారత ప్రభుత్వం మంజూరు చేసిన విషయం ఈసందర్భంలో గమనార్హము. 1953-54 వ సంవత్సరానికి గాను భారతప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి మంజూరుచేసిన 6,81 200 రూపాయలనూ 1954 జూన్ నెలలోగా పూర్తిగా వినియోగించుకొనడానికి వీలుగా 39 మంది దరఖాస్తు దారులకు సుమారు 6, 09, 825 రూపాయల ఖర్చుతో ట్రాక్టర్లనూ తిదితర ఉపకరణాలనూ ఆంధ్రరాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టరు కేటాయించారు అకేటాయింపును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించినవి. ఈ 39 యూనిట్లకూ అయ్యే ఖర్చును 1953-54 వ సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 6,81,200 రూపాయల అప్పు నుంచీ వాడుకొనవలసిందిగాకూడా భారత ప్రభుత్వం ఆదేశించింది. మిగతా 30 దరఖాస్తులకూ కావలసిన ఖర్చును 1954-55 వ సంవత్సరానికి కేటాయించబడిన పదిలక్షల రూపాయల అప్పు నుంచీ వినియోగించవలసిందిగా కూడా భారతప్రభుత్వం ఆదేశించింది.

ఆయిల్ ఇంజన్లు, విద్యుచ్ఛక్తితో పనిచేసే పంపుసెట్ల విషయంలోలాగానే బక్కొక్క యూనిటుకు ఇరవైవేల రూపాయల ఖర్చు పరిమితిని నిర్ణయించాలనే సూచనకు ఆంధ్రప్రభుత్వం అంగీకరించలేదు. లోగడ యీ దరఖాస్తులను ఏ యే సూత్రాల ననుసరించి పరిశీలిస్తూ వచ్చారో, ఆయా సూత్రాల ననుసరించే ఇప్పటి దరఖాస్తులనుకూడా విడివిడిగా పరిశీలించి మంజూరు చెయ్యాలని ఆంధ్రప్రభుత్వం భావిస్తున్నది.

ప్రపంచ సమస్యలు: రష్యా ధోరణి

ఐసెన్‌హోవర్ అభిప్రాయం

వాషింగ్టన్, ఆగస్టు 18 రష్యా ఇదివరకటంత బాహాటంగా ఈ యేడు ప్రతిబంధకంగా వుండలేదని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ సమితి గురించి తాము తయారు చేసిన వార్షిక నివేదికలో పేర్కొన్నారు.

నాలుగు నెలలలో కొరియాలోని అమెరికన్ సేనల తొలగింపు

వాషింగ్టన్, ఆగస్టు 18; వచ్చే కొలదిమాసాలలో కొరియానుంచి నాలుగు అమెరికన్ సైనికదళాలను ఉపసంహరించేద మవుతుందని రక్షణశాఖ యివ్వాళ ప్రకటించింది.

అమెరికా యోగక్షేమాల సంరక్షణకు ఎక్కువగా ఉపయోగపడుతుం దనిపించే చోట్లకు వీటిని పంపుతారట.

ఈయేడాది మొదట్లో రెండుదళాలను ఉపసంహరించేశారు. ఇప్పుడు 6 దళాలు వున్నాయి వాటిలో 4 త్వరలో వెళ్ళిపోతాయన్నమాట.

ఈ ఉపసంహారం సమాచారం తటస్థ దళాల భద్రతాభంగం కలిగించిందని దక్షిణ కొరియా ప్రధాని తమపార్లమెంటు అవసరసమావేశంలో అన్నారు. సైనికాదాన ఇంతసైన్యాన్ని ఉత్తర కొరియానుంచి ఉపసంహరిస్తేగాని అమెరికా ఇక్కడ్జేంచి ఈ సైన్యాన్ని ఉపసంహరించడం తమకిష్టంలేదన్నారు

గంటల పంచాంగం

శ్రీ జయ సం॥ శ్రావణ బ॥ సప్తమి
1954 సం॥ ఆగస్టు 20 శుక్రవారం
శు॥ సప్తమి 28-25 భర 21-16 వర్జ్యం 7-49 ల 9-19 కు.
బ॥ అష్టమి ఆగస్టు 21 శనివారం
శు॥ అష్టమి 21-19కృ॥ తి 19-54 వర్జ్యం 8-35 ల 10-5 కు. శ్రీకృష్ణజయంతి.

ఆంధ్రపత్రిక

ఒరు లేయువి యొనరించిన పరమప
యుష్టియును తన మనంబున నగిన దా
కొరులకు నవిపేయుటయునికి పరాయణము
పరమధర్మపథములెల్లన్-(మహాభారతము)

శ్రీ జయ సం॥ శ్రావణ బ॥ సప్తమి
శుక్రవారం

అగ్నేయాసియా రక్షణ సప్తాహాలు

అగ్నేయాసియా రక్షణ వ్యవస్థా నిర్మాణ అవకాశాల పరిశీలనకు ఎనిమిది రాజ్యాలు సెప్టెంబరు 6 వ తేదీన ఫిలిప్పీన్సులో సమావేశం కావడానికి నిశ్చయించుకున్నవి. ప్రధానమైన అగ్నేయాసియా దేశాలు ఏవీ ఈ సమావేశంలో పాల్గొనడం లేదు. కొలంబో సమావేశంలో పాల్గొన్న అయిదు రాజ్యాలలో ఒక్క పాకిస్తాన్ మాత్రమే అష్ట రాజ్యసభకు హాజరు కానున్నది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ పాకిస్తాన్ ప్రభుత్వం చేసిన ప్రకటన గమనార్హం. అగ్నేయాసియా ప్రజలు ఈ రక్షణ వ్యవస్థా నిర్మాణ సన్నాహాలను హర్షించడం లేదని ఆ ప్రకటనవల్లనే అర్థమవుతున్నది. పాకిస్థాన్, ఆ రాజ్యసమావేశంలో పాల్గొంటున్నంత మాత్రాన, ఈ రక్షణ వ్యవస్థలో చేరడానికి సుముఖంగా వున్నట్లు భావించరాదని కరాచీ ప్రకటన కోరుతున్నది. పాకిస్తాన్ ప్రభుత్వం ఈ విధమైన వివరణను ఎందుకు చేయవలసివచ్చినదో విచారించితే అగ్నేయాసియా రక్షణ వ్యవస్థపట్ల ఆ ప్రాంత ప్రజల భావాలు ఎల్లా వున్నవో సులభంగా గ్రహించవచ్చును.

అగ్నేయాసియా రక్షణ వ్యవస్థ విషయంలో బ్రిటన్ మొదట్నుంచీ అంత వుత్సాహంగా లేదు. అగ్నేయాసియా ప్రజల భావాలను బ్రిటన్ గ్రహించినట్లు, గ్రహించకల్గినట్లు, అమెరికా గ్రహించ లేదు. యూరపు రాజ్యాలు యూరపు రక్షణ వ్యవస్థ విషయంలో చూపిన ఉత్సాహాన్ని, అగ్నేయాసియా రాజ్యాలు ఆప్రాంత రక్షణ ఒడంబడిక విషయంలో చూపకపోవడానికి గల కారణాలను అమెరికా గ్రహించ లేదు. దాదాపు రెండు శతాబ్దాలు ఈ దేశాలపై రాజ్యాధికారం చలాయించినందువల్ల బ్రిటన్ ఈ ప్రాంతానికి సంబంధించిన సమస్యలను సులభంగా అవగాహన చేసుకోగల్గుతున్నది. కనుకనే ఈ రక్షణ వ్యవస్థను ఒకవిధమైన కొలంబో పథకంగా రూపొందించడానికి బ్రిటిష్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. అగ్నేయాసియా రాజ్యాలకు కమ్యూనిజంను ప్రతిఘటించే నిమిత్తం ఆయుధాలను సమకూర్చి చేయడంకంటే ఆర్థిక సహాయం చేయడం ఎక్కువ ప్రయోజనకరమని బ్రిటన్ అభిప్రాయపడుతున్నది. ఆ దృష్టితో సదస్సు లండన్ పథకాన్ని తయారు చేయడానికి జరిగింది. ఆ పథకాన్ని విస్తృతం చేసి అగ్నేయాసియా దేశాలన్నింటికి అది వర్తించేటట్లు చేయడానికి చాలాకాలంగా ఆలోచనలు జరుగుచున్నవి. సైనిక వ్యవహారాల ప్రసక్తి లేకపోతే అగ్నేయాసియా దేశాలు అన్నీ ఫిలిప్పీన్సు సమావేశంలో పాల్గొని వుండేవి.

అగ్నేయాసియా రక్షణ వ్యవస్థ కామన్వెల్తును కొంతవరకు బలహీనపరచ వచ్చును. తత్ఫలితంగా ఈ ప్రాంతంలో బ్రిటిష్ ప్రాభవం కొంతవరకు తగ్గిపోవచ్చును. అందువల్ల ఈ ప్రాంతంలో శాంతిస్థాపనకు జరుగుతున్న ప్రయత్నాలకు విఘాతం ఏర్పడవచ్చును. ఈ విషయాలన్నీ విచారించే భారత దేశం అగ్నేయాసియా రక్షణ వ్యవహారాల విచారణకిది సమయం కాదని అభిప్రాయపడింది. ఆ అభిప్రాయమే సవ్యమైనదని ఇండొనీషియా, బర్మా, సింహళ ప్రభుత్వాలు అంగీకరించినవి. ఈ దేశాలు పాల్గొనకుండా జరిగే అగ్నేయాసియా దేశాల సమావేశం ఫలప్రదం కాజాలదు. ఫలప్రదమైన ప్రయోజనకరం కాదు.

అసలు ప్రాంతీయ రక్షణ వ్యవస్థలే అవాంఛనీయములు. ఐక్యరాజ్యసమితి ఉండగా, ఐక్యరాజ్య సమితి ద్వారా దురాక్రమణ ప్రతిఘటన సాధ్యమని కొరియా నిరూపింపగా, అమెరికా ఆ సంస్థను దుర్బలం చేసి యీ ప్రాంతీయ రక్షణ ఏర్పాట్లవిషయంలో ఇంతవట్టుదల చూపడం విచారకరం. అమెరికా విధానం ఆయాప్రాంతాల దేశాలమధ్య ఐకమత్యాన్ని పెంపొందించడానికి బదులు స్పర్థలను, భేదాభిప్రాయాలను ప్రోత్సహిస్తున్నది. ఇందువల్ల కమ్యూనిస్టురాజ్యాలశక్తి వృద్ధి అవుతున్నది. అగ్నేయాసియా దేశాలలో ఏ దేశమూ కమ్యూనిజంను అభిమానించడం లేదు. కమ్యూనిస్టు దేశాలతో స్నేహ సంబంధాలను ఏర్పరచుకొన్నంతమాత్రాన ఈ దేశాలు కమ్యూనిజంకు అనుకూలమని అమెరికా భావించడం యెంత మాత్రం సబబుగాదు. సెప్టెంబరు 6 వ తేదీ సమావేశాన్ని వాయిదావేయడం సాధ్యంగాకపోవచ్చును. కాని సమావేశం దర్శనీయాంశాలను ఎవరించడానికి ఇప్పటికీ అవకాశం వున్నది. బ్రిటన్ సూచనను ఆఖరుక్షణంలో నైనా అంగీకరించగలదని అగ్నేయాసియా రాజ్యాలన్ని ఆశిస్తున్నవి.

రష్యాకు వైజ్ఞానిక ప్రతినిధివర్గం

శ్రీమతి చంద్రశేఖరన్ నాయకత్వం: 6 వారాల పర్యటన

న్యూఢిల్లీ, ఆగస్టు 18: భారతప్రభుత్వం నర్తకులు గాయకులతో కూడిన ఒక సాంస్కృతిక ప్రతినిధివర్గాన్ని రష్యా పంపుతున్నది. వీరు ఈ 24 న బొంబాయినుంచి బయలుదేరి కైరో, రోమ్, జనీవా, జూరిచ్, వియన్నాల మీదుగా మాస్కో వెడతారు. రష్యాలో 6 వారాలు వుంటారు. ఈ ప్రతినిధివర్గానికి కేంద్ర ఆరోగ్యశాఖ డిప్యూటీమంత్రి మరగతం చంద్రశేఖరన్ నాయకత్వం వహిస్తారు. ఆకాశవాణి ఢిల్లీ కేంద్ర డైరెక్టరు శ్రీ ఎస్. ముల్లిక్ ప్రతినిధివర్గ కార్యక్రమ దర్శకుడుగానూ, విద్యాశాఖ సహాయమంత్రి డాక్టర్ నిత్రం సింగ్ ప్రతినిధివర్గ కార్యదర్శిగానూ వుంటారు.

ప్రతినిధివర్గంలో లూదియవానా నర్తకులు తారాచౌదరీ, ఆమె సహచర నర్తకులు మంగర్లు, ఎం. ఆర్. దొరస్వామి, అమార్ సూర్యనారాయణపిళ్ళై, కృష్ణపిళ్ళై, గోపీనాథ్, సూర్యముఖి, తోంబిరా, ఇళోతన్ శేఖర్లు, చిత్రకేశ్ సింగ్, బబుసింగ్, దియాసింగ్ గాయకులు రవిశంకర్, కె. ఎస్. నారాయణస్వామి, పి. మూర్తి, ఖాన్ గ్యాసుద్దీన్, బిరాం ఘజల్, విజాయకరావు, పట్వర్ధన్, అలాసింగ్ [illegible]

ఇండియాలో కార్మికోద్యమం

శ్రీ వి.వి. గిరిగారి ప్రసంగం

న్యూఢిల్లీ ఆగస్టు 18: దేశంలో కార్మిక సంఘాలు ఎన్నో బయలుదేరినా, అందువల్ల కార్మికోద్యమం బలపడిందని, విస్తృతి వహించిందని అనుకోవడం మాత్రం తగదని కేంద్రకార్మిక మంత్రి శ్రీ వి. వి. గిరి నేడు అఖిల భారత రేడియో ఫిల్మ్ కేంద్ర నుంచి ఇండియాలో ట్రేడ్ యూనియనిజం గురించి మాట్లాడుతు అన్నారు.

ఈ సంఘాలు ఇన్ని వున్నాయి గాని, వీటిల్లో వున్న కార్మికుల సంఖ్య అల్పమైంది. ఈ సంఘాలలో చేరని కార్మికులు ఇంకా ఎంతోమంది వున్నారు. అదీ కాక పట్టణాల్లో తప్ప పల్లెలలో అక్కడ ఈ సంఘాలు లేవు. లఘు పరిశ్రమల్లో పనిచేస్తున్నవారు, గ్రామాల్లో పని చేసేవారు అంతా ఇంకా సంఘాలు లేకుండానే వున్నారు అన్నారు.

ఇండియా కార్మిక ఉద్యమం ఇట్లా వుండటానికి కారణాలను వివరిస్తూ, ఈ ఉద్యమం ఈ దేశంలో కార్మికుల్లోంచి బయలుదేరక, బయటవారిచేత నడిపించబడుతోంది. రాజకీయ వేత్తలు ముందలైనవారు నడిపిస్తున్నారు. అందువల్ల కార్మికులకు విద్య అవసరం అనిపిస్తున్నది. ఆ విద్యవుంటే ఈ దెబ్బ వుండదు అన్నారు.

కార్మికులకు విద్యాబోధనకు గాను ఎక్కువ డబ్బును కేటాయించాలని, అప్పుడు వారు విద్యావంతులై కార్మికోద్యమం వాయకత్వాన్ని వహించడం సాధ్యమౌతుందని శ్రీ గిరి సూచించారు.

ఈ సందర్భంలో కార్మిక మంత్రి శ్రీ గిరి కార్మికుల చేత సమ్మెలు చేయించవద్దని సమ్మెలు చేయించి, వారి శక్తిని వృథాచేయవద్దని కార్మికసంఘాలవారికి విజ్ఞప్తిచేశారు. సమ్మెలు, లాక్ అవుట్‌లు నీతివల్ల వస్తూత్పాదన శక్తి దెబ్బతింటుంది. పర్యవసాన ప్లానింగు దెబ్బతింటుంది. అందువల్ల అటు యజమానులు, ఇటు కార్మికులు, సౌహార్దభావంతో వ్యవహరిస్తే, పని తీరిపోతుంది అన్నారు.

శ్రీనగర్ వద్ద అగ్నిప్రమాదం

శ్రీనగర్, ఆగస్టు 18: ఇక్కడికి నాలుగుమైళ్ళదూరంలోఉన్న ఖాన్‌పూర్‌లో నిన్న ఒక పెద్ద అగ్నిప్రమాదం సంభవించింది. కారణాలు తెలియరాయిన ఈ ఖాన్‌పూర్‌లోఉన్న 600 ఇళ్లలోను 800 తగులబడిపోయినాయి. నష్టం ఎంతవస్తుందో తెలియలేదు.

నిన్న మధ్యాహ్నం ఈ వార్తలు చేరగానే కాశ్మీరు ముఖ్యమంత్రి, కమ్యూనిటీమంత్రి శ్రీనగరునుండి మూడు ఫైరుఇంజన్లతో వెళ్లి దగ్గరఉండి మంటలార్పే కృషి జరిపించారు. మిలిటరీ అధికారులుకూడా అనేక అగ్నిమాపక సాధనాలని పంపించారు. ఈ రోజు తెల్లవారుఝామునికి మంటలు అదుపులోనికి వచ్చాయి.

బాధితుల సహాయంకోసం భారమూలా డిప్యూటీకమిషనరు అధ్యక్షతన క్రింద పదముగ్గురుసభ్యులతో ఒకకమిటీ ఏర్పడింది. కాశ్మీరులోని భారతదేశపు తమ రేవుననుండితీసి 800 మణుగుల ఆహారం పంపించారు.

కాశ్మీర్ ప్రభుత్వం పోలీస్ నుంచి చిన్న గృహనావలను, ఆహారపదార్థాలు మొదలయినవానిని పంపించింది. బాధితుల తక్షణసహాయానికిగాను తలకొకరూపాయి, అయిదువేల బియ్యము పంచబడ్డాయి.

చెత్తకుప్ప నిప్పంటుకొని గాలి తీవ్రంగా ఉండటంవలన పరిసరగృహాలకు అంటుకున్నదని ఇళ్లు ఎక్కువ భాగం కొయ్యవి కావటంచేత వెంట వెంటనే అంటుకున్నాయని అధికారపూర్వకంగా చెప్పబడింది.

పరదబాధితులకు వస్త్ర, ధనసహాయం

విరివిగా జరగాలని నెహ్రూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 18: ఉత్తర భారతదేశంలో ఈ ఏటి వరదల విధ్వంసంవల్ల శతవిధాల నష్టపడి ఇక్కట్లపాలైన ప్రజలకు సహాయం చేయడానికిగాను విరివిగా విరాళాలు పంపవలసిందని విజ్ఞప్తిచేస్తూ ప్రధాని నెహ్రూ నేడు క్రింద ప్రకటన చేశారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో వరదలు తెచ్చిపెట్టిన ఘోర విధ్వంసం గురించి ఎడతెగకుండా వార్తలు వస్తున్నవి. ఈ వరదలవల్ల ఈ ఏటి పంటలు బాగా దెబ్బతిన్నవి. అయితే, అదృష్టవశాత్తు, మనకి ఆహారధాన్యాల నిల్వలు చాలినంతగా ఉన్నవి. అయినే వరద బాధితులకు అనేకవిధాల మనం సహాయపడవలసి ఉన్నది. ఇందుకై ప్రభుత్వం కాయశక్తులా కృషిచేస్తుంది. ప్రజలు ఔదార్యంతో, ఇందుకు తోడ్పడగలరనీ నేను ఆశిస్తున్నాను.

"ప్రధానమంత్రి నిధికి పంపే విరాళాలు కూడుండా, వస్త్ర పరిశ్రమల యజమానులు ఈవరద ప్రాంతాలకు వస్త్రాలనుపంపవచ్చు. బీహార్ అస్సాం ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో వస్త్రాలసహాయం చాలా అవసరం"

ప్రధాని నిధి విరాళం

ప్రధాని నెహ్రూ నిన్నటిరోజున బీహారు రాష్ట్రంలోని వరద బాధితులకు సహాయార్థం, ప్రధానినిధినుండి 50 వేల రూపాయలు బీహార్ ముఖ్యమంత్రికి పంపారు.

ఆగస్టు ఒకటవ తేదీ నుండి, బీహార్‌కు సహాయంగా పంపిన సొమ్ము దీనితోకలిసి లక్ష రూపాయలు.

బీహారులో 50 లక్షల మందికి దెబ్బ

ఈఏటి బీహారు జలప్రళయం వల్ల, ఉత్తర బీహారులో కొన్ని ప్రాంతాలు పూర్తిగా మునిగిపోయిననీ మొత్తం మీద బీహారులో 50 లక్షల మంది ఏటి వల్ల దెబ్బతిన్నారనీ, ఈవరదల విధ్వంసం నుండు 1934 నాటి బీహారు భూకంపం స్వల్పతి స్వల్పంగా అనిపిస్తుందనీ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి సత్యనారాయణసిన్హా నేడు బిహేకరులలో చెప్పారు.

ఈయన వరదప్రాంతంలో నాలుగురోజులు పర్యటన చేసి వచ్చారు. దర్భంగా జిల్లాలో యీ ఏడు కనీసం 80 ఏళ్లుగా కనివినీ ఎరుగనంత జోన్న పండింది. అదంతా యీ వరదలు పొట్లనిపెట్టుకున్నాయని ఆయన చెప్పారు.

కోసీనదికూడా ఈ సారి రెండు ఎరగనంత విపరీతంగా విజృంభించింది. ఈ కోసీనదినీ, దీని ఉపనదులను అదుపులో పెట్టకపోతే, ప్రతి ఏడూ, ఇవి యిలా చెలరేగుతూనే ఉంటాయి. యీ లెక్కన ఏటా భారత ప్రభుత్వం మాత్రం ఎంతకాలం సహాయం చెయ్యగలదో వాళ్లు అంతుపట్టటంలేదు అని ఆయన అన్నారు.

గండకీనది విజృంభణ

పాట్నా, ఆగస్టు 17: గండకీ, బాగ్మతీ నదులకు ఉధృతంగా వరదలు వస్తున్నవని వార్తలు వస్తున్నాయి. ఉత్తర సూంఘీర్‌లో ఇవి 680 చదరపు మైళ్ళ ప్రాంతాన్ని ముంచివేశాయి. నాలుగు లక్షలమంది నానా అగచాట్లూ పడుతున్నారు.

చెరుసారీ ఖగారియా ప్రాంతాలలో లక్షా అరవై ఐదువేల ఎకరాలు పంట నాశనమైనదట. దీన్ని పట్టి విలువకట్టితే సమం 1,22,00,000 రూ॥లని తేలింది. సుమారు 35 వందల ఇళ్లు నేలమటం అయిపోయాయట. ఇక్కడ సహాయ కేంద్రాలు నెలకొల్పి ప్రజలను ఆదుకుంటున్నారు.

బ్రహ్మపుత్రలో తిరిగి వరద

డిబ్రుగర్, ఆగస్టు 18: బ్రహ్మపుత్రా దాని ఉపనదులూకూడా తిరిగి విజృంభించే సూచనలుకనపడుతున్నవి. కుంభవృష్టిగా వర్షం పడుతున్నది. గత 36 గంటలలోనూ నీటిమట్టం 6 అంగుళాలు పెరిగింది.

రెడ్‌క్రాస్ సహాయం

మీస్ వేడెన్, ఆగస్టు 15: ఇండియాలో వరదబాధితుల సహాయార్థం అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థవారు 47 వేల పౌండ్ల పదార్థాలు పంపుతున్నారనీ, వీటిని శుక్రవారంనాడు 7 అమెరికా విమానాలు జనీవానుండి ఢిల్లీకి తీసుకువస్తాయనీ యూరప్‌లోని అమెరికా వైద్యానికశాఖ ప్రకటించింది.

గతివారంలో ఈ సంస్థ పాకిస్తాన్ వరద బాధితులకు ఆహార పదార్థాలూ, వస్త్రాలూ, మందులూ పంపింది.

ఇండియాకు పాక్ ప్రధాని సహాయసూచన

కరాచీ, ఆగస్టు 18: భారతప్రధాని నెహ్రూ తూర్పు బెంగాలు వరదబాధితులు సహాయానికి సంసిద్ధత చూపినందుకు కృతజ్ఞత తెలుపుతూ పాక్ ప్రధాని మహమ్మద్ అలీ పాకిస్తాన్ భారతప్రభుత్వానికి కావలసిన సహాయం చేసేటందుకు సంసిద్ధంగా ఉన్నదని తెలియపరిచారు. మీరుండి ఎలాంటి సహాయం మీకు కావాలన్నా తెలియబరచండి అని అందులో ఆయనఅన్నారు.

ఎగుమతి దిగుమతి విధానం

కేంద్రకార్యదర్శితో వాణిజ్యమండలి చర్చలు

మదరాసు, ఆగస్టు 19: ఇండియా ప్రభుత్వ వాణిజ్యపరిశ్రమలశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ కే. వి. లాల్ గారు నిన్న సాయంత్రం దక్షిణభారత వాణిజ్యమండలి సభ్యులను కలుసుకొని యీ ప్రాంతమునందు పలు వస్తువుల దిగుమతులు ఎగుమతులకు సంబంధించిన సమస్యలనుగురించి చర్చించారు.

శ్రీ లాల్ గారు ఢిల్లీనుండి నిన్న ఉదయం మదరాసుకు రాష్ట్రప్రభుత్వాలతోను, వాణిజ్య సంస్థలతోను సాగుతున్న కాంగ్రెస్ తదితరవస్తువుల ఎగుమతి దిగుమతి విధానములనుగురించి చర్చించటానికి వచ్చారు.

దక్షిణ వాణిజ్య సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ గోవిందకా గారు శ్రీ లాల్ గారికి ఎగుమతి దిగుమతుల డిప్యూటీ కంట్రోలరు శ్రీ కె. రంగస్వామిగారికి స్వాగతమొసగారు.

పలు వస్తువుల ఎగుమతి దిగుమతి వ్యాపారులు ఎగుమతిదిగుమతి కంట్రోళ్లు విధానమువల్ల తమకు కలుగుతున్న బాధకబాధకములను తెలియజేస్తూ దీర్ఘమైన పత్రము నొకదానిని శ్రీ లాల్ గారికి అందజేసి ఆ సమస్యలనుగురించి వారితో చర్చించారు.

శ్రీ లాల్ గారు యీ సందర్భమున మాట్లాడుతూ దేశీయ పరిశ్రమలకు అవసరమైన రక్షణకల్పించే ఉద్దేశ్యముతో దిగుమతులపై కంట్రోలు విధానము విధిస్తున్నారనీ అనుసరింపవలసి యున్నదనియు, అధ్యక్షకారం దేశంలో పదార్థములు విదేశాలకు విరివిగా ఎగుమతి చేస్తే తత్ఫలితంగా సరుకుసప్లయి తగ్గిపోకుండానూ ధరలు పెరిగిపోకుండానూ రక్షించటానికి ఎగుమతులపైకూడా కన్ను ఉంచవలసియున్నదనిఅన్నారు.

శ్రీ వి. యస్. యల్. నాడకర్ గారు ధన్యవాదాలర్పించారు.

శ్రీ లాల్ గారు యీరోజు సాయంత్రం ఆంధ్ర వాణిజ్యమండలి సభ్యులను కలుసుకోగలరు.

టునీసియా స్వపరిపాలనాసంప్రతింపులు

పారిస్‌లో ప్రారంభం

పారిస్, ఆగస్టు 17: టునీసియాకు స్వపరిపాలన ఇచ్చే విషయమైప్రాన్సు టునీసియా ప్రధానుల సంప్రతింపులు ఇవ్వాళ ఇక్కడ సమరస వాతావరణంలో ప్రారంభమయినాయి.

టునీసియా ప్రధాని తహార్ బే అమార్ ఇవ్వాళే ఇందు నిమిత్తం ఇక్కడికి వచ్చారు. యీ సంప్రతింపులు ఇవ్వాళే రేపూ జరుగుతాయి. ఇవ్వాళ మధ్యాహ్నం భోజన సమయంలో ఫ్రెంచి ప్రధాని మెండీస్ ఫ్రాన్సు అమార్‌కి ఒక బంగారు పౌంటెన్ పెన్ను బహూకరించారు.

యీ సంప్రతింపుల ఆవరణ [illegible] అమార్, ఇక్కడికి 50 మైళ్లలో ప్రవాసంలో గడుపుతున్న నియోడూర్ బాయుసుడు [illegible] కలుసుకున్నారు.

మద్రాస్ పట్టప్రదానోత్సవం

తొలిరోజున 1263 మంది డిగ్రీల స్వీకారం

మదరాసు, ఆగస్టు 19: మదరాసు విశ్వవిద్యాలయం వార్షిక పట్టప్రదానోత్సవం నిన్న సాయంత్రం సెనేటు భవనంలో జరిగినది. ఛాన్సలరు అయిన మదరాసు గవర్నరు శ్రీ శ్రీ ప్రకాశా గారు అధ్యక్షతన వహించారు. వారు రాగానే విద్యామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఐ.ఎస్. ఛాన్సలరు డా॥ ఏ. లక్ష్మణస్వామి మొదల్యార్లు, తాత్కాలిక రిజిస్ట్రారు డా॥ డి. శివసుబ్రహ్మణ్య మొదల్యారు యూనివర్సిటీ తదితర ఉద్యోగులు స్వాగతమిచ్చారు.

గవర్నరుగారు అతిథి వాతావేనల్ కేడెట్ దళము గౌరవ వందనాన్ని స్వీకరించి వారి విన్యాసాన్ని తనిఖీ చేశారు.

గవర్నరుగారు వేదికపై ఆసీనులైన మీదట పట్టభద్రులకు పట్టములు పతకాలు ప్రసాదింపబడ్డవి.

తరువాత డా॥ ఆర్. యం. అళగప్ప చెట్టియార్ పట్టభద్రులకు హితోపన్యాస మొసగారు (వారిఉపన్యాసం నిన్న ప్రకటింపబడ్డది).

నిన్నటి పట్టప్రదానోత్సవంలో మొత్తంమీద 1263 అభ్యర్థులు వోజరై పట్టములను బడసినారు. 70 మంది గైర్‌హాజరుగా పట్టములను గైకొన్నారు.

ఢక్కాకు అమెరికన్ మందుల సరఫరా

కలకత్తా, ఆగస్టు 17: ఢక్కాలో అత్యవసర ఔషధాలను సరఫరాలను చేసి వస్తూ అమెరికన్ విమానదళాలకు చెందిన నాలుగు ఫైటర్లు యీరోజు మధ్యాహ్నం ఇక్కడి దిగినాయి. అమెరికన్ విమానదళం మేజరు ఒకరు ఆరుగురు కెప్టెన్లు వీటిలో ఉన్నారు. వీరు యీ రాత్రి పటణంలో ఉండి, రేపు ఉదయం కరాచీ ద్వారా ప్రయాణం సాగిస్తారు.

విన్న ఇలాగే దిగిన ఒక గ్లోబ్ మాస్టర్ను ప్రయాణపు డాక్యుమెంట్ లేనందున పటణంలోకి పోనివ్వలేదు.

నిజామాబాద్ సంఘటనపై హైద్రాబాద్ అసెంబ్లీలో విరామ తీర్మానం: ప్రభుత్వ తిరస్కృతి

మంత్రి వర్గంపై అవిశ్వాస తీర్మానం

రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ ఆదేశం

విజయవాడ, ఆగస్టు 18: రామమూర్తి మధ్యనిషేధ దర్యాప్తు కమిటీ సిఫార్సులను రాష్ట్రప్రభుత్వం అమలు పర్చనందుకుగాను, బొంబాయి శాసన సభా సమావేశంలో ఆంధ్ర మంత్రివర్గంపై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించాలని కమ్యూనిస్టు శాసనసభా పార్టీకి ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ ఆదేశించింది.

కమ్యూనిస్టు కమిటీ ఇక్కడ 12 వ తేదీనుంచి సమావేశం జరుపుతూ ఒక తీర్మానం చేసింది. రామమూర్తి కమిటీ శిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వం అమలు జరపాలన్న అసెంబ్లీ తీర్మానాన్ని పేర్కొంటూ దొంగతీత, కల్లు గీత, పనివారల నిరుద్యోగము పెరగటం కాక, అనీతికి, లంచగొండితనానికి మద్యనిషేధం దోహదమిచ్చిందని తీర్మానంలో వివరించారు. అందువల్ల, కూజీ గీత పనివారల వాడంపట్ల సానుభూతిని అందజేస్తూ ఆంధ్రరాష్ట్ర కూజీగీత పనివారల సంఘ ప్రత్యేక పర్యవసాన్నాదయ పూర్వకంగా బలపరుస్తున్నామని కమిటీ పేర్కొన్నది.

శాసనే నియమించిన రామమూర్తి కమిటీసిఫార్సుల అమలు విషయంలో అసెంబ్లీ నిర్ణయానికి విరుద్ధంగా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ఖండించారు. ఆంధ్రకమ్యూనిస్టు శాసనసభా పక్షం రాబోయే శాసనసభ సమావేశంలో మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించాలన్నారు.

హైదరాబాదు, ఆగస్టు 18 మొన్న స్వాతంత్ర్యదినం నాడు నిజామాబాదులో జరిగిన అల్లర్లనుగురించి చర్చించుటకు ప్రతిపక్ష సభ్యుడు సయ్యద్ అఖ్తార్ హుసేన్ గారు ఇవాళ హైదరాబాదు శాసనసభలో ఒక విరామ తీర్మానం ప్రతిపాదించారు.

గూండాతనాన్ని అక్కడికక్కడ రూపుమాపడానికి పోలీసు అధికారులు సకాలంలో తగిన చర్యలు తీసుకోనందున నాటి అల్లర్లలో నాలుగువందల మందికిపైగా గాయపడినట్లు ఆ తీర్మానంలో పేర్కొనబడింది.

ఈ తీర్మానంలో పేర్కొనబడిన అనేక విషయాలు ప్రస్తుతం కోర్టు విచారణలో ఉన్నవి కాబట్టి ఈ తీర్మానం ప్రస్తుతం లేవడానికి వీలులేదంటూ డెప్యూటీ హోంమంత్రి శ్రీనివాసరావు ఎత్తిచూపారు.

ఈ విషయమై లేపు తదుపరి చర్చ ఇస్తామని స్పీకరు కె యస్ వైద్యగారు తెలియజేశారు

హైద్రాబాద్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వు

అసెంబ్లీ సమీపంలో ప్రదర్శనల నిషేధం

సికిందరాబాదు, ఆగస్టు 18: రాష్ట్రశాసనసభ సమావేశమైనప్పుడు 500 గజాలలోపల అన్ని విధాల ప్రదర్శనాలను నిషేధిస్తూ పోలీసుకమిషనరు ఇవాళ ఒక ఉత్తర్వు జారీచేశారు.

ఏ. డి. యస్. రోడ్డు కార్మికులు ఇవాళ శాసనసభకు ఒక ఊరేగింపును తీసుకువెళ్లి ఉద్యోగాన్ని ప్రకటించి వుండేవారు. సదరు కార్మికులు ఎట్టి ప్రదర్శనలు జరపడానికివీలులేకుండా పోలీసులు శాసనసభకువచ్చే రోడ్లన్నిటినీ బందుచేసివేశారు.

ప్రంటునుంచి పి పిరెడ్డి గారి రాజీనామా

సికింద్రాబాదు, ఆగస్టు 18: పి. పి. రెడ్డిగారు (హైదరాబాదు [illegible] హింగంపట్నం) రాష్ట్రశాసనసభ సభ్యులో కీపులు పి. డి. యస్. లెజిస్లేటర్ పార్టీనుంచి తప్పుకొంటున్నట్లు పి పిరెడ్డిగారు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

రెడ్డిగారు శాసనసభలో స్వతంత్రులతో పాటు కూర్చుంటారు.

కాంగ్రెసు తర్వాత పెద్ద మెజారిటీగల కీపుల్సు డెమొక్రటిక్ ప్రంటులో పాలు పత్రపరాలు పెక్కులున్నాయి.

ఆసియా, ఆఫ్రికా ప్రజల జాతీయోద్యమాలకు ప్రోత్సాహం

సామ్రాజ్య నిరంకుశ శక్తుల పోకడలను ఖండిస్తూ రంగాగారి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 17: రష్యావైఖరి కన్నా, ఈ మధ్య పశ్చిమరాజ్యాల వైఖరి, అందులోను ముఖ్యంగా అమెరికావైఖరి ప్రపంచంలో కిష్టపరిస్థితిని తెచ్చిపెట్టేవిగా ప్రాదుర్భావం పొందుతున్నాయని, పశ్చిమరాజ్యాలవారు తమ సామ్రాజ్య-చింతనలకు స్వస్తిచెప్పకుంటేకానీ, అంతర్జాతీయ సహకారము, స్నేహభావము పెంపొందజాలవని అ॥ భా॥ కృషిక్ లోక్ పార్టీ అధ్యక్షుడు ఎన్. జి. రంగాగారు నేడొక ప్రకటన చేశారు.

రంగాగారు ఈ ప్రకటనలో ఇండోచైనా యుద్ధవిరమణను, ట్యునీషియాలో ఫ్రెంచివారు రాజకీయసంస్కరణలను అమలుజరపడానికి పూనుకోడాన్ని, ఇండియాలోని విదేశీస్థావరాలలో పొగుతున్న స్వాతంత్ర్యోద్యమాన్ని బలపరిచారు. కొలంబోలో ఆసియారాజ్యాల సమావేశంలో ప్రదర్శించిన ఏకార్థమతిత్వాన్ని బలపరిచి సమర్థించారు. అమెరికా, ఇంపీరియలిజంను, పరోపా సామ్రాజ్యవాదాన్ని రష్యా టోటలిటేరియన్ తత్వాన్ని ప్రతిఘటించి పోరాడి అన్ని ఆసియా ఆఫ్రికా రాజ్యాలను తమ పార్టీ బలపరుస్తుందని, సమర్థిస్తుందని అన్నారు.

ఇండియా పాకిస్తాన్ మధ్య సమాధానంకుదిరి, ఈ రెండురాజ్యాలమధ్య అమెరికా, కెనడాలమధ్య ఏర్పడి వున్నట్టి స్నేహం ఏర్పడటం అవసరమని రంగాగారు భావిస్తున్నారు. తాము, తమపార్టీగూడా భారతప్రభుత్వం విదేశాంగ విధానాన్ని బలపరుస్తామని ఇందులో విశదం చేశారు.

ఒరిస్సా ఆంధ్రుల తరఫున నివేదిక

శ్రీ కాకుళంజిల్లా కాంగ్రెస్ నిర్ణయం

శ్రీకాకుళం, ఆగస్టు 16: ఫజల్ అలీ కమిషన్ ఆంధ్రలో పర్యటించే పందర్శనంలో ఒరిస్సా ఆంధ్రులనుగూర్చి నివేదించటానికి చిల్లా నర్సింహంగారి అధ్యక్షతన ఒక సంఘాన్ని ఇవాళ జిల్లా కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గం నియమించింది.

శ్రీకాకుళంజిల్లా కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గ సమావేశం కార్యాలయంలో కోటగిరి సీతారామస్వామి గారి అధ్యక్షతన ఇవాళ సాయంత్రం జరిగింది.

ఈ సమావేశంలో [illegible] ఆంధ్రులు [illegible] అప్పలనాయుడు [illegible] కలుగుతున్నవి [illegible]

హిందూపురంతాలూకాకు విద్యుచ్ఛక్తి

రెవిన్యూ మంత్రికి తాలూకా కాంగ్రెసు అధ్యక్షుని విజ్ఞప్తి

హిందూపురం, ఆగస్టు 12: ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ రెవిన్యూ మంత్రి శ్రీ కోడూరు కోటిరెడ్డిగారు శ్రీమతి రామసుబ్బమ్మగారితో కలిసి ఒక్కపట్నం నుండి కొరుగల్లో పాలు పక్షు ప్రదర్శనకు నిన్నటిదినం మధ్యాహ్నం విచ్చేశారు. అనంతపురం జిల్లాకలెక్టరు శ్రీ యస్. భగవాన్‌దాసు, శాసన సభ్యుడు, శ్రీ జి. శివశంకరరెడ్డి, హిందూపురం తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యం. శంకరనారాయణగుప్త తదితర అధికారులు మంత్రిగారికి స్వాగతమిచ్చారు.

ఒక్కపట్నంలో పా

ఈనాం రైతు ఉద్యమం:

పి. వి. జి. రాజుగారిపై కేసు విచారణ

జామీనుఅనవసరమనిప్రకటన:మంత్రికోటిరెడ్డి

ప్రభృతుల సాక్ష్యసేకరణకు అభ్యర్థన

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, ఆగస్టు 19: నిన్న టి దినం కరివెనలో సత్యాగ్రహం చేసి అరెస్టయిన పి. వి. జి. రాజుగారి (ఆంధ్ర కౌలువారుల ప్రజాపోషణ సమితి లెజిస్లేచరుపార్టీ నాయకుడు) కేసు ఇవాళ నందికొట్కూరు స్టేషనరీ సబ్ మేజిస్ట్రేటు కోర్టులో విచారణకు వచ్చింది. రాజుగారు తాము దోషి కాదని వాదించారు. కేసు విచారణ 26 వ తేదీకి వాయిదాపడింది.

రాజుగారు జామీనివ్వడానికి నిరాకరించారు. రెవిన్యూమంత్రి శ్రీ కె. కోటిరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ కళా వెంకటరావు, ఆంధ్ర ప్రజాకాంగ్రెసు అగ్రనాయకులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగార్లనూ, ఆత్మకూరు మిత్రుడు తమ సీల్లారు, చిత్తూరు స్పెషల్ పెటిక్కెంటు ఆఫీసరు, కరివెన గ్రామోద్యోగస్థులనూ సాక్షులుగా పిలిపించమని రాజుగారు కోర్టువారిని కోరారు.

మేజిస్ట్రేటు ఇలా అడిగారు:

నిన్నట నేర్కొన్న అరోపణలమీద ఐ. పి. సి. 146, ఐ. పి. సి. 447 సెక్షనులక్రింద రాజుగారిపైన సర్కిల్ ఇన్స్పెక్టరు ఛార్జిషీటు పెట్టారు.

(1) కరివెనలోని ఇప్పటి పరిస్థితులు అనే అరోపణ మూడో డిక్రీ కాలభూమి శ్రోత్రియం దారుడి. విశ్వేశ్వరయ్యగారు వ్యాధిగానున్న సమయంలో పలంటర్లు ప్రతిఘటించగా, పోలీసులు కౌల్పులు జరిపినందువల్ల, ఒక వలంటరు మరణించాడనీ, 12 మంది గాయపడ్డారనీ ఇప్పుడే వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి.

(2) మీరు తతిమా సదముగ్గురు (అందరూ ప్రజాపోషణలిస్టు సభ్యులే) ముద్దాయిలతో కలిసి, పై భూమిని ఆక్రమించుకొందామన్న ఏకైక ఉద్దేశ్యంతో ఒక అక్రమసంఘంగా కలిసి, మొన్న 18 వ తేదీనాడు 12-15 గంటలకు తతిమా వారితోపాటు కలిసి ఒక బాగలితో న్యూ రెవెన్యూతోనూ ఆ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి, దానిని దున్ని, ఆ భూమి స్వాధీనాన్ని తాలుకు కూర్చుదారుగా కోర్టువారిచే నిర్ణయింపబడిన విశ్వేశ్వరయ్యగారికి ఇబ్బంది కలిగించారు.

ఐ. పి. సి. 146, ఐ. పి. సి. 447 సెక్షనులక్రింద మీకు శిక్ష ఎందుకు విధించరాదో మీ కేమైనా కారణాలున్నాయా?

పి. వి. జి. రాజుగారు ఒక ప్రకటన చేస్తూ, అందులో ఇలా తెలిపారు:—

"ఈ క్రింద కారణాలవల్ల నేను దోషినికాను. శ్రోత్రియందారు విశ్వేశ్వరయ్యగారి పొలంలోనికి మేమందరమూ అక్రమంగా ప్రవేశించామని ఐ. పి. సి. 447 సెక్షన్ క్రింద పోలీసులు నాపైనా, తక్కిన వారిపైనా ఛార్జి పెట్టారు. ఆ భూమి యజమాని శ్రోత్రియందారే నన్న విశ్వాసంతో పోలీసులు ముద్దాయిలను అరెస్టుచేశారు. ఆ భూమి స్వాధీనదారు శ్రోత్రియందారే నంటూ సంబ్యాల అడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు నిర్ధారణ చేశారంటూ శ్రోత్రియందారు సేకరించిన పొత్యాన్నిబట్టి పోలీసులు ఈ విశ్వేశ్వరానికి వచ్చారు. 'స్వాధీనం' అనేమాటకు పరిధైనఅర్థం గానివివరణగాని ఫస్టంగా లేదు. దానికి అర్థం భూమిలో మేలువరం తాళ్ళు అని మాత్రమే మేమనుకొంటున్నాము. రాష్ట్రంలో ఇప్పుడు రెండు విధములైన కూర్చులు అచరణయందున్న సంగతి కోర్టువారికి తెలుసు. ప్రస్తుత సందర్భంలో ఆ భూమిపై కుడివరం కూర్చు రైతులకేనని మాదిష్టాభిప్రాయం. ఇలా మేమనుకోవడానికి ఆధారం 1951 సెప్టెంబరు పోర్టుసెంటు జారీ గజెటు నోటిఫికేషనే. కరివెన గ్రామం ఇనాం ఎస్టేటనీ, ఆ భూమి మీద కుడివరం కూర్చు రైతులకే నని అందులో ఉంది. భూమిపాను బజిలో పోలీసులు అనవసరంగా ముద్దులను అభ్యంతర పరిచారు. దానికి పై కుడివరం కూర్చు రూ. సి. పి. 145 సెక్షనుక్రింద శ్రోత్రియందారులు పెట్టిన డిక్రీటరీ మేరకు పోలీసులు శ్రోత్రియందారుకు మేల్వరం, కుడివరం రెండు కూర్చులకు ఇవ్వడానికి వాలీపట్టీ పాత్యం కాజాలదు. కాబట్టి సి. పి. సి. 447 సెక్షనుక్రింద కోర్టు జారీ చేసిన ముద్దులను శిక్షించదలిచినదనని మేము భావిస్తున్నాము. సి. పి. సి. 148 సెక్షనుకు సంబంధించినంతవరకూ అది అగమ్యగోచర ప్రశ్న. అది ఇక్కడ కారణం కేరదు. ఆ భూమిలో ప్రవేశించడానికి కూర్చు చట్టరీత్యా హక్కున్నది."

ఉత్తర్ ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం

లక్నో, ఆగస్టు 18:

ఇండియాలోని విడిగా వలసల నివాసాలు ఇప్పుడున్న పరిస్థితులు, ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యవర్గం చేసిన తీర్మానం చేసింది. అల్గురాయ్ శాస్త్రి అధ్యక్షత వహించారు.

మరొక లంక సీమార్

తిరిగి పోర్చుగీస్ సేనల అధీనం

కొలంబో, ఆగస్టు 15 న గోవా సత్యాగ్రహులు వశపరచుకున్న పోర్చుగీసులంక 'సీమార్' లోకి నిన్న పోర్చుగీసు సాయుధ సైనికులు ప్రవేశించారనీ, అక్కడి వలంటీర్లతో కొద్ది పాటి సంఘర్షణ అనంతరం దాన్ని వశపరచుకున్నారనీ తెలుస్తుంది. యీ సీమార్ లంక దయ్యూకు సమీపంలో ఉంది.

దీన్ని గురించి పోర్చుగల్ విదేశాంగ శాఖ నిన్న చేసిన ప్రకటనలో అసలు సీమార్ ని వలంటీర్లు వశపరచుకోలేదనీ, యీ వార్త విశ్వసనీయమయినదనీ పేర్కొంది.

తిరిఖోల్‌లో మొత్తం 12 మందికి గాయాలు

మొన్న పోర్చుగీసు యుద్ధనౌక కొల్పులు జరిపి వశపరచుకున్న తిరిఖోల్ కోటలో, భారతి పతాకనుదించి పోర్చుగీసు జెండా ఎగురవేయ బడిన సమయంలో వలంటర్లు ప్రతిఘటించగా, పోలీసులు కౌల్పులు జరిపినందువల్ల, ఒక వలంటరు మరణించాడనీ, 12 మంది గాయపడ్డారనీ ఇప్పుడే వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి.

పోతే, యీ సంఘటన గురించి గోవా అధికారులు తమని మరించుకుంటూ ప్రచారం చేస్తున్నారట. తెరఖోల్ కోటలో ఒక గంపెడు నాటుబాంబులు ఉన్నాయనీ, అక్కడి వలంటర్లు "నిరాయుధులు కాగా" చేయడం కోసం సైనికులు కౌల్పులు జరపక తప్పలేదనీ వీళ్లు చెప్పుకుంటున్నారట.

"భారతి ప్రభుత్వం చర్య తీసుకోవాలి"

తెరఖోల్ దురంతాల వార్త విని జాతీయ కాంగ్రెసు వాదులంతా దుమ్మెత్తిపోస్తున్నారు. భారతి ప్రభుత్వం యీ విషయంలో కలుగజేసుకొని, పోర్చుగీసుల ఈ దారుణ దౌర్జన్యకాండపై చర్య తీసుకోవాలని కోరుతూ గోవా జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు పీటర్ అల్వారెస్ ప్రధాని నెహ్రూకి తంతి పంపారు.

గోవా గవర్నరు జనరల్ యీ తెరఖోల్ దౌర్జన్యకాండకు పంజాయిష్ ఇవ్వాలన్నారు.

వచ్చేనెలలో పాక్ గోవాపై దైత్రయాత్ర

గోవా యువజన సంఘ కార్యదర్శి ప్రకటన

బొంబై, ఆగస్టు 18: పాకిస్థాన్‌లోని గోవా యువజన సంఘానికి చెందిన గోవనులు కొందరు సెప్టెంబరు 21 వ తేదీన గోవాపైకి దైత్రియాత్ర ప్రారంభించి, గోవాలోకి ప్రవేశించగలరని, ఆ సంఘ కార్యదర్శి ఫిలిక్స్ వాలా రాత్రిగోవేదు ప్రకటించారు. ఈ విషయమై బొంబైలోని గోవా ఉద్యమవాయకులతో సంప్రతింపులు సాగిస్తున్నామనికూడా రాత్రి గోవా తెలియచేశారు.

పాకిస్థాన్‌లోని గోవా జాతీయులందరూ, గోవా సత్వర విమోచన కోరుతూ, నిరాహారదీక్షలు, పూజలు చేస్తున్నారనీ అయన చెప్పారు. బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు మొదలైన దేశాలు పార్టుగల్ ప్రధానికి హితబోధచేసి, వారు వలసలనుండి శాంతియుతంగా నిష్క్రమించడగా, హుందాగా వైదొలగవచ్చునని గోవనులు ఆశిస్తున్నారని రాత్రిగోవా చెప్పారు.

ఉద్యమం తీవ్రతరం చేయడానికి నాయకుల నిర్ణయం

బొంబెయినుండి గోవాకు ఇతోధికంగా వలంటీర్లు దళాలను పంపి గోవా ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని బిక్య సంఘటన కార్యవర్గం చేసు నిర్ణయించింది.

ఈ ఉద్యమానికి గోవా ప్రజాపార్టీ, వలసల విమోచనదళ సహాయాన్ని బిక్యసంఘటన అకట్టుకు వచ్చిందనీ, యీ మూడుపార్టీల సంయుక్త ప్రధాన కార్యాలయం లోంజాలో వేలకొద్దీ అనుచరులనీ, బిక్య సంఘటన నాయకుడు వామనరావు తెలియచెప్పారు.

ఇప్పుడు గోవా విమోచనానికి పని చేస్తున్న రాజకీయ సమితులు, అన్నీ కలిసి సమష్టిగా కృషిచేస్తే 8 నెలలలో గోవా విమోచనం తప్పక సాధ్యమవగలదని అయన అన్నారు. తమ భవిష్యత్ కార్యక్రమాలు ఇటుపై చల్లడిచేయబడునని అయన అన్నారు.

పోర్చుగల్‌తో చర్చలకు ఇండియా నిరాకరణ

(1 వ పేజీ తరువాయి)

(ఇండోనేషియా స్వాతంత్ర్య దినం) వలసవిధానాన్ని గర్హిస్తూ చేసిన ప్రకటనలో ఈ ప్రకటనలో ఉదహరించబడింది.

గోవా ఉద్యమంపట్ల సానుభూతి ప్రకటనలు

గోవా ఉద్యమంపట్ల సానుభూతి ప్రదర్శిస్తూ దాని విజయానికి శుభాకాంక్షలు తెలుపుతూ, దేశంలోని వివిధరాష్ట్రాల రాజకీయపక్షాలు ప్రకటనలు చేశాయి.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం, గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ, బొంబై ప్రజా సోషలిస్టు పార్టీలు, గోవా ఉద్యమాన్ని బలపరుస్తూ, తీర్మానాలు చేశాయి. దేశంలో విదేశీ వలసలనే కళంకాలు తొలగిపోవాలనీ, ఆ వలసల స్వాతంత్ర్యం, కోసం అక్కడి ప్రజలు ఎంతో ఆరాట పడుతున్నారో భారతీయులు అంత ఆరాట పడుతున్నారనీ, వీరు ప్రకటనలు చేశారు.

గోవాలో స్వాతంత్ర్య సమరం సాగిస్తున్న ప్రజలపట్ల భారత ప్రజలందరూ ఎంతో సానుభూతి కలిగిఉన్నారనీ, వలసల విముక్తిని వారు ఆకాంక్షిస్తున్నారనీ భూతాత్మ రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షుడు డి. వి. గాడ్గిల్ చేసిన ఘటనాత్మందుకూ వచ్చిన సందర్భంలో ఒక ప్రకటన చేశారు.

పత్రికల సమర్థన

ఇండియాలో పోర్చుగీసుల వలస విధానం ఉపసంహరించబడాలని, గోవా సమస్య పత్రికారం పరిష్కారం కావాలని ఆసియా దేశాలన్నిటితోపాటు సింహళీయా వాంఛిస్తున్నదనీ, పోర్చుగల్ ఇప్పుడైనా మనసు మార్చుకుని, సవ్యంగా వైదొలగవచ్చునని సింహళ పత్రిక 'టైమ్సు ఆఫ్ సిలన్' చేసు సంపాదకీయం వ్రాసింది.

ప్రపంచమంతటా వలస విధానం రూపు మాసిపోతున్న నేటిపరిస్థితులలో పోర్చుగల్, ఉత్తర అట్లాంటిక్ నుండి తిండుదుకు తెచ్చుకున్నామనినా కూడా నేటి పరిస్థితుల ప్రవాహానికి ఎదురీదలేం అసంభవమనీ ఆపత్రిక వ్రాసింది.

దక్షిణకొరియా పత్రిక వ్యాఖ్య

సెయోల్, ఆగస్టు 18: ఇండియాలోని వలసలనుంచి పోర్చుగీసులు మూమూలుగా వెళ్లిపోకపోతే, బలవంతాన బయటికి నెట్టవలసి వస్తుందని దక్షిణ కొరియాలోని ఆంగ్ల దినపత్రిక "కొరియన్ రిపబ్లిక్" చేసు వ్రాసింది.

ఇండియాలో ఇంకా, యూరప్ సామ్రాజ్యవాదుల స్థావరాలు ఉండడం ఆసియాకే అవమానకరమనీ, ఈ వలసల నుండి విదేశీయులను వెళ్లగొట్టడానికి ఇండియా చేస్తున్న కృషిని కొరియన్ ప్రజలు హృదయపూర్వకంగా బలపరుస్తున్నారనీ ఆ పత్రిక వ్రాసింది.

"పోర్చుగీసులకు ఇప్పుడు రెండే మార్గాలున్నాయి. ఒకటి యీ వలసల నుండి తక్కువ గౌరవంగా, హుందాగా వైదొలగిపోవడం. ఇది తప్పితే బలవంతాన బయటికి తరుమకొట్టబడడం" అని ఆ పత్రిక వ్రాసింది.

గోవాలో పరిస్థితులు

గోవా బయట ఉద్యమం సన్నాహాలు అలాఉండగా, ఇక గోవాలోపల పరిస్థితులు రానురాను ఘోరంగా పరిణమిస్తున్నాయి. గోవాలో నిర్బంధ సైనిక సమీకరణ అమలుజరుగుతుంది. దీన్ని అధికారరీత్యా నిరాకరించినా, గోవా పోలీసులూ, పి. ఐ. డి. పోలీసులూ ఇంటింటికీవెళ్లి, ఇంటికొక పురుషుడు రోజువారీ పోలీసు దళంలో చేరాలని కోరుతున్నారట పైగా పోర్చుగీసు అనుకూలదళం ఒకటి లేవదీయబడింది. నీళ్ళంతా గోవా ప్రభుత్వం క్రింది ఉద్యోగాలు చేస్తున్నవాళ్లు, వీళ్లు గోవా గోవనులదే అంటూ గోలచేస్తున్నారట. ఇండియాలో ఏం జరుగుతోందో గోవాలో వాళ్ళకి తెలీదు. అన్ని భారతీయ పత్రికలూ నిషేధించబడాయి. అలాగే గోవాలో గోవనుల గురించి బయట ప్రపంచానికి అంతకన్నా తెలీటం లేదు. గోవా పౌరులు నోరు తెరిచి మాట్లాడడానికి భయపడుతున్నారు. పౌర హక్కులసేమాట మాసిపోయింది. గోవా నివాసులు పోలీసు గుర్తింపు కార్డులు తీసుకోవాలని కోరుతూ గోవా జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు పీటర్ అల్వారెస్ ప్రధాని నెహ్రూకి తంతి పంపారు.

గోవా ఉద్యమం గురించి వార్తలు సేకరించబోయిన విలేకరులకి గోవాలో పరిస్థితులు చూచిన మీదట యీ అభిప్రాయం కలిగింది.

లండన్ టైమ్సుకి కనపడిన గోవా

గోవాలోని రాజకీయ ఖైదీలని ఒకచిన్న సందర్భంలో ఉంచి పట్టుగా లండన్ టైమ్సు విలేకరికి కనపడింపట. ఈ విలేకరి గోవాలోని ఖైదులు చూచి, బోలెడు ఆశ్చర్యపోయి, ఇండియాలో పత్రికలు ప్రచురించే వార్తలు మరొక గోవా ఏమో అని భ్రమించాడట. ఎందుకంటే ఈ విలేకరి చూచిన గోవా ఖైదులలో చక్కని విద్యావంతులున్నారట. ఖైదీలకు మంచి గదులూ, మంచాలూ, కుర్చీలూ ఇచ్చారట ఖయిదీలు పెద్ద బెంగ పడ్డట్టుగా లేరట. వాళ్ళకి అధికారులు వామాలు పొందినట్టు లిచ్చారట. తిండి పుష్టిగా పెట్టుతున్నారట. యింతి సౌఖ్యం అమరినందువల్ల ఆ ఖయిదీలు అప్పుడప్పుడు ఉపన్యాసాలు యిస్తూ కూడా ఉంటున్నట్టు కోరున్నారట.

అలా వాళ్లు ఉపన్యాసాలు యిచ్చినప్పుడు, భాషాపటుత్వంలేక, నుంచి మంచిమాటలు తట్టక, తికమక పడేసప్పుడల్లా అక్కడి అధికారి వాళ్లకి మాటలు అందిచ్చి సాయంచేస్తున్నాడట. గోవా గవర్నరు జనరలు కూడా వాళ్లని చక్కగా మర్యాదరించాడట. ఖైదీలకు ఇండియా సంవత్సర ప్రణాళిక, భగవద్గీత, బయిబిలూ అందుబాటులో ఉన్నాయట.

ఒహుశా లండన్ నుండి యీ విలేఖరి వచ్చాడనీ, గోవా జైలుని అపరస్వర్గం చేశారేమోనన్న సందేహాలు కూడా ఈ విలేఖరికి కలుగనట్లుంది. లండన్ టైమ్సు యీ వార్తలను ప్రకటించింది.

ప్రభుత్వాల బాధ్యతలు

పెకింగ్ విందులో అట్లీ అభిభాషణ

హాంగ్ కాంగ్, ఆగస్టు 18. నవ చైనా స్థితిగతులు పరిశీలించ నవచ్చిన బ్రిటిష్ లేబర్ పార్టీ ప్రతినిధుల గౌరవార్థం ఈ జాతి ఒక పెద్దవిందు జరిగింది. ఆ సందర్భంలో చైనా ఉపప్రధాని కోలాజ నవచైనా తన అతిథుల పలుకూలు ఆశిస్తున్నదన్నారు. మేము ఎన్నో సాధించాము. అయితే చేయవలసిందంతా చేశామని నికారు. చేసినదాంట్లోకూడా చాలాలోపాలున్నాయి. వాటిని సవరించుకోవలసి వుంది. అని ఆయన అన్నారు.

ఆమోద అట్లీ ప్రసంగిస్తూ తమ దేశంలో తమ పార్టీ పాటకజనం ఆశయాలను సాధించేందుకు ఎన్నో మార్పులు తెచ్చిందనీ, అయితే అదృష్ట వశాత్తూ వాటన్నిటినీ శాంతియుతంగా, చట్ట బద్ధమైన మార్గాలలో సాధించగలిగామన్నారు. అన్ని దేశాల ప్రజలూ తమను తాము పరిపాలించుకొనే హక్కుగలదని ఒప్పుకొంటూ, ఆసియా ప్రజలకు సమాన హక్కు దావుండాలన్న దానిని తాము గుర్తించారనీ, ఈవాడు ఇండియా, పాకిస్థాన్, సిలోన్లు స్వాతంత్ర్య సమానత్వాలు ప్రాతిపదికగా బ్రిటిష్ కామన్వెల్త్‌లో వున్నందుకు తాము చాలా హర్షిస్తున్నారనీ కూడా ఆయన అన్నారు. స్వాతంత్ర్యం చాలా ముఖ్యమైనదే కాని, అదొక్కటే చాలదు. మా ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచాలని ప్రయత్నించినట్లే ఇతర దేశాలుకూడా ఆ విధంగా చేయటానికి తోడ్పడాలని మా అభిలాష. పాశ్చాత్య దేశాలలో బాగా వృద్ధి పొందిన పారిశ్రామిక, సాంకేతిక పరిజ్ఞానం అన్ని దేశాల ప్రజలకూ అందుబాటులో వుండేటట్టు చేయాలని మా అభిలాష. 60 కోట్ల ప్రజల భవిష్యత్తుకు కర్తలైన నవచైనా ప్రభుత్వంమీద ఎంతటి బాధ్యత వున్నదో మాకు తెలుసు. ప్రజలలో ప్రతి వారికీ జీవితం వీలైనంత సుఖంగా గడిచే మార్గం వున్నదని మా విశ్వాసం. బాధ్యతాయుతి పదవులలో వున్నవారు ఆ మార్గాలను పూర్తిగా అనుభవించే అవకాశం కలిగించాలి. యుద్ధభయం, ఆకలిభయం లేకుండా ఇతరుల హక్కులనుకూడా గుర్తిస్తూ తమ ఇష్ట మొచ్చినట్లు చరించే స్వేచ్ఛ ప్రతివారికీవుండే టట్లు చూడాలి. మా సమస్యలనుఎట్లా పరిష్కరించుకోవాలో మేము సలహాలు ఇవ్వజాలనని కొనా ఏ సందర్భంలోనైనా మా సహకారం, సలహాలు అయితే తరువాతి చరిత్ర వ్రాయవలసి వస్తే కోవాలని పెడవ గ్రామాన్ని కూడా మునిలీస్టన్ లేలీ పాను ఎస్ స్పెంజతో చెప్పి పలిఖాను వరకు యివ్వాలని కోరబడింది.

డీగాస్పెరీ మృతి

రోమ్, ఆగస్టు 19: ఇటలీ ప్రధానిగా వుండిన ఆల్సైడ్ డిగాస్పెరీ ఇవ్వాళ కన్నుమూశారు. యీయనకు 73 ఏండ్లు.

రష్యా శాంతినే కోరుతున్నది

రక్షణ మంత్రి బుల్గానిన్ ప్రకటన

మాస్కో, ఆగస్టు 17: సోవియట్ రక్షణ శాఖామంత్రి మార్షల్ నికోలాయ్ బుల్గానిన్ పాశ్చాత్య రాయబారులకు జరిగిన విందులో యుద్ధ నివారణను, శాంతి అవతరణను ఆకాంక్షిస్తున్నట్లు ప్రకటించారు. "మేము యుద్ధాలు చేయాలని కోరటంలేదు కాని అవసరమైతే అందుకు సంసిద్ధంగానే ఉన్నాం" అని ఆయన అన్నారు.

ఇండోనేషియా స్వాతంత్ర్య దిన సందర్భంలో ఆ దేశపు రాయబారి కార్యాలయంలో జరిగిన సభలో ఇది జరిగింది.

"మేము బలహీనులమని అలా అనటం లేదు. మానవత్వాన్ని పురస్కరించుకొని అంటున్నాము. మానవ రక్తపాతం జరుగుతుందని అలా అంటున్నాము. యుద్ధం అంటే ఏమిటో తెలుసుకొనేటందుకు ఇప్పటికి జరిగిన యుద్ధాలే చాలును. యుద్ధం చేయక తప్పని స్థితివస్తే చేస్తాం కాని మేము యుద్ధానికి ప్రతికూలంగానే ఉన్నాం." అనికూడా ఆయన ప్రకటించారు.

ఇండోనేషియాకు శుభాకాంక్షలతో పానీయం సేవించిన తరువాత, మార్షల్ బుల్గానిన్ పాశ్చాత్య రాయబారులనుపుకు తిరిగి, పెద్దరాజ్యాల వారంతా కలిసి త్రాగాలని సూచించారు.

అమెరికన్ ప్రతినిధి, మార్షల్ బుల్గానిన్ పానీయాలు సేవిస్తున్న తమ గ్లాసులను ఒకదాని కొకటి తాకించారు. తరువాతి బ్రిటిషు ప్రతినిధి ఇండోనేషియాకు శుభాకాంక్షలు ప్రకటించారు. బ్రిటిషు ప్రతినిధి చేతిలోని గ్లాసు ఖాళీగా ఉండటం చూచి మార్షల్ బుల్గానిన్, శుభాకాంక్షలను ప్రకటిస్తూ పానీయం త్రాగాలని అన్నారు. వంటనే అక్కడి వెయిటర్ సదుత్తు కొనివచ్చి అగానస్ ను పానీయంతో నింపారు.

భారత రాయబారి శ్రీకె. పి. యస్. మీనన్ తమ్మగ్లాసు రష్యన్ మంత్రి గ్లాసుతో తాకించబోయినప్పుడు, ఆయన మీనన్ త్రాగుతున్న మంచి నీరేనిచూచి "వట్టినీళ్లే" అన్నారు!

లాంఛనాలనన్నిరద్దు చేసిన రష్యన్ మంత్రి, "ఈ కృత్రిమను లాంఛనాల మెదడ లేకపోతే జీవితం యింకంకంటె సుఖంగా, ఉంటుందని నిస్కపటం ఎక్కువవుతుందని అన్నారు.

తమ మాటలు అర్థవలయంగా ఏర్పడి నిలబడిన రాయబారులు సందిగ్ధనాసి ఇన్నేళ్ళ బలిటరీపరిపాలనలో రాయబారులమధ్య ఇలాబందీకావటం ఇదేమొదటి సారి అని ఆయన ఫలాక్తి విసిరారు.

తరువాత ఆయన అమెరికన్ ప్రతినిధి వంకకు తిరిగి ఈ కృతిమాన్ని గురించి మీ ఉద్దేశం ఏమిటి అని అడిగారు. అమెరికన్ ప్రతినిధి. "కృతిమమే లేకపోతే ఈ సైన్యమంతా ఏ మౌతుంది?" అని తిరిగి ప్రశ్నించగా, 'దానికేం, అది అలాగే ఉంటుంది,' అని సమాధానం చెప్పారు.

మరొకసారి అమెరికన్ ప్రతినిధి వంకకు తిరిగి ఆయన "అమెరికా, మేము యుద్ధానికి తయారౌతున్నామని నిందిస్తున్నది. మేమేమో, అమెరికాని నిందిస్తున్నాం," అన్నారు.

అంతవరకు మౌనంగా ఉన్న సోవియట్ ఉప ప్రధాని "ప్రజల అభీష్టం ప్రకారమే ప్రభుత్వాలు నడుచుకొంటే యుద్ధాలే ఉండవు. ఆసియా ప్రజలు తమ స్వాతంత్ర్యంకోసం, శాంతి వికాసంకోసం, ఆసియా, ఆఫ్రికాలకోసం పోరాడాలి" అన్నారు.

మరొక ఉప ప్రధాని అయిన సాబురోవ్ ఇండోనేషియాకు నిజయం చేకూరాలని ఆకాంక్షిస్తూ ఇండోనేషియా ప్రజలు తమ ఆర్థిక అభివృద్ధిని తమ చేతుల్లోకి తీసుకోవాలి. కొంతమందికేది ఇష్టం ఉండక పోతేపోనీ అని అన్నారు.

అస్పృశ్యతా నివారణకు కేంద్ర గ్రాంటు

హైద్రాబాద్ అసెంబ్లీలో ప్రశ్న: మంత్రి జవాబు

హైద్రాబాదు, ఆగస్టు 18: అస్పృశ్యతా నివారణకు ప్రచారం సాగించుటకై సంస్థానంలో కాలనీలు సంస్థలకు భారతి ప్రభుత్వం వారు గ్రాంటు రూపేణ 45 వేల రూ.లు మంజూరు చేసినట్లు హైదరాబాదు రాష్ట్ర శాసనసభలో ఇవ్వాళ ప్రతిపక్ష సభ్యుడు పి. యస్. వెంకటరావు రావు గారు వేసిన ప్రశ్నకు సమాధానంగా సాంఘిక సేవా శాఖ డెప్యూటీమంత్రి శంకరదేవుగారు జవాబు చెప్పారు.

కేంద్రప్రభుత్వ సాయం పొందిన సంస్థలిలి:—హరిజన శాసనసభ్యుల సంఘం, దళిత జాతీయ సంఘం, హరిజన సేవక సమాజం, అది హిందూ సోషల్ సర్వీసు లీగ.

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం

విజయవాడ, ఆగస్టు 18: ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం సెప్టెంబరు 3-వ తిరుపతిలో శ్రీ గోపాల రెడ్డిగారి అధ్యక్షతన జరుగుతుందని ఆఫీసు కార్యదర్శి శ్రీ వేదాంతం చిదంబర శాస్త్రిగారు తెలుపుతున్నారు.

పశ్చిమ న్యూగినీ భవిష్యత్తు

సమితి కార్యదర్శికి ఇండోనేషియా విజ్ఞప్తి

న్యూయార్కు, ఆగస్టు 18: పశ్చిమ న్యూగినీపై నెదర్లాండ్స్‌కూ తమకూ నలతగాలాడు సమితి సాధారణసభ నడ్డే సమయానికి ముందు వుండాలని ఇండోనేషియా నేడు సమితి ప్రధాన కార్యదర్శిని కోరింది. యీ కోరికను తెలిపే లేఖను హోసుర్ సెబుటు ఇవ్వాళ అందచేశారు.

ఇండోనేషియా యీవిధంగా కోరిందన్న దానిపై నిపుణులు లోని అధికారవర్గాలు వ్యాఖ్యానం చేయనిరాకరించారు. యీ విషయమై నెదర్లాండ్స్ ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తుందని కొంటున్నారు.

డచ్చి న్యూగినీపై తమ సార్వభౌమాధికారాన్ని సమితిలో చర్చకు తీసుకువచ్చేందుకు ఇండోనేషియా చేసే ప్రయత్నాలను ఆస్ట్రేలియా ప్రతిఘటిస్తుందని ఆకోకపు విదేశాంగ మంత్రి రిచర్డ్ కేసీ కాన్బెర్రాలో అన్నారు. యీ సార్వభౌమాధికారం నెదర్లాండ్స్‌కే వుండాలని ఆస్ట్రేలియా వుద్దేశమట.

తగాదా వివరం

ఇండోనేషియా ప్రతినిధి సమితి ప్రధాన కార్యదర్శికి ఆ లేఖతోబాటు, యీ తగాదాకు సంబంధించిన వివరాలుగల ఒక విజ్ఞాపికను కూడా అందచేశారు. అందులో ఇట్లావుంది: పశ్చిమ న్యూగినీ ఇండోనేషియాలో భాగమే, అంటే డచ్చి తూర్పు ఇండియా దీవులలో 1949 నవంబరులో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో దీని విషయమై ఏమీ తేల్చలేదు గాని, ఒక సంవత్సరంలోగా సంప్రతింపులు ప్రారంభించాలని నిర్ణయించుకోవటమైనది. 1950 లోనూ, 1951 లోనూ సమావేశాలు జరిగాయని సమాధానం కుదరలేదు. యీ ప్రాంతంపై తమ సార్వభౌమత్వాన్ని గుర్తించవలసిందిగా ఇండోనేషియా కోరగా, తత్పరిపాలన తమచేతుల్లోనే వుండాలని నెదర్లాండ్స్ పట్టుపట్టింది. ఇండోనేషియా ప్రభుత్వం యీ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోటానికి ప్రయత్నించినా యీ యేడాది జూలైలో జరిగిన సమావేశంలో యీ విషయం చర్చించటానికి నెదర్లాండ్స్ ప్రతినిధులు నిరాకరించారు. కనుక యీ సమస్యను శాంతియుతంగా పరిష్కరించటంలో మేము సమితి సహాయం కోరుతున్నాము.

పెల్లూరు వద్ద లారీ ప్రమాదం

ఒకని మరణం: ఇద్దరికి గాయాలు

ఒంగోలు, ఆగస్టు 18: పెల్లూరు నుంచి, అల్లూరుకు వెడుతున్న ఇద్దరిని లారీ ఢీకొన్నందువల్ల, తీవ్రంగాగాయపడ్డారు. వారిద్దరిని ఒంగోలు ఆస్పత్రిలో చేర్చారు. కాని అందులో ఒకరు మరణించారు. ఇంకొకని పరిస్థితికూడా ప్రమాదకరంగా వున్నది. ఆలారీ మద్రాసునుంచి ఒంగోలువైపు వస్తున్నట్లు చెప్పబడుతున్నది.

తమిళ కాంగ్రెస్ అధ్యక్ష పదవి

వచ్చేనెల 2-న ఎన్నిక

మదరాసు, ఆగస్టు 18: తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నికకుగాను తమిళనాడు కాంగ్రెసు సర్వసభ్యసమావేశం సెప్టెంబరు 2 వ తేదీ ఉదయం 11 గం. యిక్కడ జరుగుతుంది. సాయంత్రం తమిళనాడులో జరుగుXXల కాంగ్రెస్ మహాసభకు ఆహ్వానసంఘము ఏర్పడును.

అఖిలభారత కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ శ్రీ బల్వంతరాయ్ మెహతాగారు పై సభకు హాజరౌతారు.

కాంగ్రెస్ మహాసభ స్థలముగురించి యింకా ఎట్టి నిర్ణయం జరుగలేదని ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ గారు పత్రికా ప్రతినిధులతో అన్నారు.

కాంగ్రెస్ మహాసభ 1955 జనవరిలో జరుగనుంది.

సవరణ

తే. 14-8-54 నాడు ఆంధ్ర దినపత్రికలో 8 వ పేజీలోని తెలజవాడ కాతేజ్ ఆఫ్ టెలిగ్రఫీవారి ప్రకటనయందు కరస్పాండెంటు పేరు "డి. వి. రాఘవాచారి"కిబదులు "జి. వి. రాఘవాచారి" అని చదువుకొనవలెను.

శ్రీకృష్ణభక్త భజనసభ

పై పభివారు ఈ శుక్రవారం రాత్రి మొదలు 29 వ తేదీవరకూ పది దినాలు శ్రీ కృష్ణజయంతి ఉత్సవాలు సభా మందిరంలో (సాకారెట అయ్యా ముదలిపిళ్ళి) కథాకాలక్షేపాలతోనూ, భజనలతోనూ జరుపనున్నారు. కడపటి రోజు ఉదయం తదీయారాధన కూడ నిర్వాటు చేశారు.

బొంబాయి బ్యాంకు ఉద్యోగుల కోర్కెలు

బొంబాయి, ఆగస్టు 19: దాదాపు పది వేలమంది బ్యాంకు ఉద్యోగులు పెండిక్కడ కోర్కులదినంగా పరిగణించి వివిధ బ్యాంకుల ముందు ప్రదర్శనలు జరిపారు.

వ్యవసాయాభివృద్ధిలో నేషనల్ కేడెట్ సహాయం

సమగ్రప్రణాళిక తయారు చేయాలని రిలెన్యూ బోర్డుకు ప్రభుత్వాదేశం

తిరుపతి, ఆగస్టు 17: నేషనల్ కాడెట్ దళం సహాయంతో చేయవలసిన కార్యక్రమాలు నిమిత్తం ఉ

కావలెను

జేసేత వస్త్రాలు, షర్టింగులు, కోటింగులు, స్టేపిల్, ఖాది వగైరా అమ్ముటకు అనుభవము గల ట్రావెలింగ్ కమిషన్ ఏజంట్లు కావలెను.

వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి:
ARVIND HANDLOOMS FACTORY,
MEERUT CITY.

కావలెను

కడవలోని రాజసీ బొగ్గు, "కోక్" డిపోకు అనుభవము గల మేనేజరు కావలెను. దరఖాస్తుదారు స్థానికుడైన మెరుగు. రొక్కపు ధరావతు అవసరము. వివరములకు:
సి. వి. పరేక్ & కంపెనీ,
"వాణాగార్డు హౌస్"
11/12, సెకండ్ లైన్ వీధి,
మద్రాసు - 1.

కావలెను

కరువులో వి రాజసీ బొగ్గు, "కోక్" డిపోకు అనుభవము గల మేనేజరు కావలెను. దరఖాస్తుదారు స్థానికుడైన మెరుగు. రొక్కపు ధరావతు అవసరము. వివరములకు:
సి. వి. పరేక్ & కంపెనీ,
"వాణాగార్డు హౌస్"
11/12, సెకండ్ లైన్ వీధి,
మద్రాసు - 1.

కావలెను

వలసకు రు. 100 జీతంపై ప్రతి ప్రదేశమునా బ్రాంచి ప్రతినిధులు కావలెను. పెట్టుబడి అవసరం లేదు. వివరములకు:
All India Representation&Commercial Services, Hathras U.P.

కావలెను

పరుచూరు (గుంటూరుజిల్లా) లో 'ఆంధ్రపత్రిక', 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక', 'భారతి' లను తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఒక న్యూస్ వెండరు కావలెను.

మేనేజరు, ఆంధ్రపత్రిక.



జలుపు పరాసరి మీ ఎముకలనుండి ఉత్పత్తియగు నొప్పిని పెయిన్ కిల్లర్ మనక్రమంగా నివారించిన అట్టి బాధలన్నిటిని పూర్తిగా పోగొట్టును,

మరియు
జలుపు, బెడుదు,
కడుపులోని
నొప్పి, నండ్ల
నొప్పి మొదలగు
వాటికై

PERRY DAVIS'
PAINKILLER

ఒక బాటలు ఏ
మంచి దుకాణంలో
నైన కొనండి

ఇదిగో! ఒక్కసారితోముకోటంతోనే
కాల్గేట్ డెంటల్ క్రీమ్
దంతక్షయాన్ని దుర్వాసనను
కలిగించే క్రిములను 85% తీసివేస్తుంది
COLGATE
RIBBON DENTAL CREAM



రాష్ట్రవార్తలు

పశ్చిమ గోదావరిజిల్లా సంక్షేమకేంద్రం

కాళ్లకూరులో ప్రారంభం

భీమవరం, ఆగస్టు 17: పశ్చిమ గోదావరిజిల్లా సంక్షేమశాఖ కార్యక్రమాల ప్రాజెక్టు ప్రథమకేంద్రాన్ని 15 వ తేదీ సాయంత్రాన కాళ్లకూరులో నర్సాపురం సబ్‌కలెక్టర్ శ్రీ బి. ఎస్. జయసింహా ప్రారంభించారు. పశ్చిమగోదావరి మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి ముల్పూరి చుక్కమ్మగారు అధ్యక్షత వహించారు. భీమవరం మహిళామండలి సంయుక్త కార్యదర్శిని శ్రీమతి రామారాజగోపాల్ జాతీయపతాకను ఎగురవేశారు. ప్రాజెక్టు కమిటీ కన్వీనర్ ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మగారు ఏర్పాట్లను జయప్రదంగా చేశారు.

కాళ్లకూరు గ్రామస్థులు దాదాపు 6 వేల రూపాయిల విలువచేసే భవనాన్నీ, స్థలాన్నీ విరాళంగా ఇచ్చారు. ఈ కేంద్ర విజయానికి శ్రీ పి. వి. సోమరాజుగారు బాగా పూనిక వహించారు. శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్, మంత్రి తెన్నేటి విశ్వనాథంగారలు, తదితరులు సందేశాలు పంపారు.

కావలి కళాశాల విందు ఫలితం

పెక్కుమందికి వాంతులు, విరేచనాలు

కావలి, ఆగస్టు 17: స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున కావలి కళాశాల హాస్టలులో రాత్రి ప్రత్యేకవిందు ఏర్పాటుచేయబడింది. దాదాపు 70 మంది పాల్గొన్నారు. భోజనంఅయిన రెండుగంటలకల్లా చాలామందికి వాంతులు, విరేచనాలు ప్రారంభమైనాయి. స్థానికవైద్యులు కనుమళ్లి సుబ్బరామయ్య, ఏ. కృష్ణస్వామిగారలు చేసిన చికిత్సలో మర్నాటికి అందరిపరిస్థితి కుదుటపడింది. ఇలా జరగటానికి కారణమేమిటో ఇదమిత్థమని తేలలేదు. (స్వ. వి.)

దేవాదాయ ధర్మాదాయాలచట్టం

పరిశీలక సంఘం

కర్నూలు, ఆగస్టు 17: దేవాదాయ, ధర్మాదాయాల చట్టానికి సమగ్రమైన సవరణ సూచించడానికి గాను ఇప్పుడు అమలులోవున్న చట్టం ఏవిధంగా పనిచేస్తున్నదీ పరిశీలించడానికి నియమించబడిన పదిహేనుగురు సభ్యులసంఘం మొదటిసమావేశం నేటి సాయంకాలం జరిగింది. అర్థిక న్యాయశాఖల మంత్రి విశ్వనాథంగారు సమావేశానికి అధ్యక్షత వహించారు. సభ్యులందరూ పాల్గొన్న ఈ సమావేశంలో దేవాదాయ ధర్మాదాయల చట్టం ఏవిధంగా పనిచేస్తున్నదనే విషయం గురించి సాధారణ చర్చజరిపారు. రేపు కూడా ఈ సమావేశం జరుగుతుంది.

కర్నూలులో అఖిలాంధ్ర బాలమహాసభ

మదరాసు, ఆగస్టు 18: రెండవ అఖిలాంధ్ర బాల మహాసభ యీనెలదు అక్టోబరు 3,4 తేదులలో ఆంధ్రరాజధాని యగు కర్నూలులో జరుగుతుంది. ఆంధ్రరాష్ట్ర గవర్నరు శ్రీ సి. యం. త్రివేదిగారు సభకు ప్రారంభోత్సవము చేస్తారు. ఈ సందర్భములో బాలవాఙ్మయ చిత్ర, వస్తు ప్రదర్శనము కూడా ఏర్పాటవుతుంది. దసరాసెలవులలో జరగబోవు ఈ మహాసభలకు ఆంధ్రదేశములోని పలు విద్యాసంస్థల నుండి బాలసంఘములనుండి ప్రతినిధులు రావడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి. సభలకు రాగోరు బాలబాలికలకు రైల్వే కన్సెషనులకుకూడా ఏర్పాట్లు చేస్తున్నారు. పూర్తి వివరములకు, కార్యదర్శి, ఆంధ్ర బాలానంద సంఘము, 16 శ్రీపురం రాయపేట, మదరాసు 14 అని వ్రాయవలెను.

బందరు జాపట్ల

శ్రీ కస్తూరి సీతాపతిరావుగారు శస్త్రచికిత్సలో వున్నతదిద్యకు వియన్నాకు, శ్రీమతి మల్లాది సర్వలక్ష్మమ్మగారు సాంఘికవిద్యకొరకు అమెరికాకువెళ్ళు సందర్భంలో శ్రీ డి. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతన యీనెల 8 న రోటరీక్లబ్ వారు విడ్కోలు సభ జరిపారు. అధ్యక్షులు ప్రసంగించినపిదప సర్వా వెంకటసూర్యనారాయణగారు వందనము లర్పించారు.

డాక్టరు సీతాపతిరావుగారి మిత్రబృందంకూడ శ్రీ కోట రంగయ్యశాయుడుగారి అధ్యక్షతన విడ్కోలుసభ జరిపారు. అవుటపల్లి హనుమంతరావు, మూర్తి హనుమంతరావుగార్లు ప్రసంగించారు. శ్రీ సీతాపతిరావుగారు కృతజ్ఞత ప్రకటించారు.

* * *

శ్రీ చుండూరు వెంకటసుబ్బారావు సుప్రగారు శ్రీ లక్ష్మీనృసింహ సోమయాజి వైశ్యసమాజభవనంలో యీనెల 8 న హాస్యప్రదర్శన గావించారు.

మాధవరం

విశ్వకవి రవీంద్రనాథఠాకూరు 18 వ వర్ధంతి మూడవరం గ్రామంలో 7-8-54 న తేదీన శ్రీ తమ్మిశెట్టివీరన్నగారి అధ్యక్షతను జరిగినది. రవీంద్రుని ఆత్మ శాంతికి యీశ్వరోపాసన చేయబడినది.

యీ సందర్భములో జరిగిన సమావేశములో అధ్యక్షులు, సర్వోదయ ప్రచారకుడు శ్రీప్రతి శేషయ్యగారు రవీంద్రుని జీవిత విశేషముల గురించియూ, దేశమునకు, సాహిత్యాభివృద్ధికి, ప్రపంచ శాంతికి రవీంద్రుడు చేసిన సేవ గురించియు ఉపన్యసించారు.

సాలూరు

యీతాలూకా హరిజనసంఘ సభ్యులు శ్రీ కె. వి. నారాయణధీరగారి అధ్యక్షతన యీనెల 10 వ తేదీన సమావేశమై, నెంకటనారాయణధీరగారిని అధ్యక్షులుగాను, గండిపల్లి సంజీవిగారిని కార్యదర్శిగను, మరో 15 మంది సభ్యులను ఎన్నుకొన్నారు.

విజయవాడ

విజయవాడలో రిక్షా కార్మికులు కొందరు అన్నారీ పార్కులో సమావేశమై శ్రీ శంకరకృష్ణమూర్తి గారు అధ్యక్షులుగ ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

రిక్షా కార్మికులకుగల ఇబ్బందులను పొందుపరుస్తూ ఒక నివేదికను తయారు చేసి, విజయవాడ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు, విజయవాడ మునిసిపలు కమీషనరుకు తిదితరులకు సమర్పించవలసిందిగా అధ్యక్షుని కోరుతూ ఒక తీర్మానం చేయబడింది.

తొర్రేడు

శ్రీ కారుణ్యానంద విద్యాలయ పాలకవర్గ అధ్యక్షులుగా శ్రీ మన్నవ రామారావుగారు ఎన్నికైనారు. నవంబరు 26 న జరుగు విద్యాలయ ద్వితీయ వార్షికోత్సవ నిర్వహణకు ఒక ఆహ్వానసంఘం ఎన్నుకోబడింది.

గిద్దలూరు

స్థానిక రైల్వేస్టేషన్ అభివృద్ధి కార్యక్రమం సత్వరమే పూర్తి గావించుటకు తగు చర్యలు గైకొనబడగలవని రైల్వేల ఉపమంత్రి శ్రీ అలగేశన్ గారు ఇటీవల శ్రీ పిడతల రంగారెడ్డిగారి వినతి పత్రానికి సమాధానంగా తెలియజేశారు.

కాకినాడ

తూ. గో. జిల్లా వ్యాయామ విద్యా సంఘ మహాజన సభ శ్రీ రేణుకా ప్రసాద్ అధ్యక్షతన యీ నెల 7వ ఇదట జరిగెను. వ్యాయామ విద్య గురించి అధ్యక్షులున్ను, శ్రీ ఆర్. వి. సత్యనారాయణరాజుగార్లు ఉపన్యసించారు. జిల్లా వ్యాయామ సంఘానికి శ్రీ రేణుకా ప్రసాద్ అధ్యక్షులుగ పి. నరసింహారావు, పి, ఛార్లెస్, ఎ. వి. జగన్నాథరావు, యం. వి. సుబ్బారావుగార్లు ఉపాధ్యక్షులుగను, యస్. రామసుబ్రహ్మణ్యం కార్యదర్శిగను, ఆర్. బుచ్చి బాబుగారు కోశాధికారిగాను మరికొందరు సభ్యులుగను ఎన్నుకోబడినారు.

ద్రోణాచలం

శ్రీ టి. ఇ. నరసింహులు గారుగారి అధ్యక్షతన యీ నెల 8వ బహిరంగ సభ జరిగింది. శ్రీ బి. జగన్నాథాచార్యులు సభను ప్రారంభించారు. శ్రీ యం. వెంకటయ్య మాట్లాడుతూ మద్యనిషేధం రద్దుచేయాలనీ, అసెంబ్లీ నిర్ణయం అమలుజరపాలనీ కోరారు.

నరసారావుపేట

స్థానిక తహశీల్దారు శ్రీ పి. రామకృష్ణయ్యగారు బదిలీ కాబడిన సందర్భంలో తాలూకాఫీసు సిబ్బంది, గ్రామాధ్యక్షులు తేనీటి విందులు గావించారు.

అవనిగడ్డ

దివితాలూకా కాంగ్రెసు కార్యకర్తలు శ్రీ పిడిదేని వెంకటసుబ్బారావుగారి అధ్యక్షతన యీ నెల 11 వ సమావేశమై బంజర్ల పంపకంవిషయమై అధికారులకు సలహానిచ్చుటకు శ్రీ పిడిదేని వెంకటసుబ్బారావు సింహాద్రిచారి చారాచార్య, మండలి వెంకటకృష్ణారావు, కూచిపుడి వెంకటప్పయ్య, మొండితరి సింహాచారి, శ్రీ మూలి నారాయణ మూర్తి గారాలు తమ అభిప్రాయాలు తెలియజేశారు.

మునిసిపల్ ఇంజనీరు బదిలీ సమస్య

గుంటూరు కౌన్సిల్‌లో వివరణ

గుంటూరు, ఆగస్టు 11: మునిసిపల్ ఇంజనీరును వెంటనే బదిలీచేయమనీ, 28 మంది కౌన్సిలర్లు చేసిన ఆరోపణలను దర్యాప్తుచేయమని కోరే తీర్మాన సందర్భంలో, గుంటూరు మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో కొందరి సభ్యుల కోరికమీద కమిషనర్ శ్రీ బక్షీర్ అహమ్మద్, మునిసిపల్ ఇంజనీరు, జిల్లాకలెక్టరులమధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను చదివి వినిపించారు.

జిల్లా కలెక్టర్ ఎన్. రామేశన్ గారు తమ ఉత్తరంలో గుంటినీటి సరఫరా వంటి పదుపాయాల విషయంలో వారు గజెటెడ్ ఉద్యోగులకూ, గజెటెడ్ అధికారులకూ గల వ్యత్యాసమేమిటో తమకు గోచరించలేదనీ, అయితే ఈ విషయంలో నిర్ణయించవలసిన పని ఇంజనీరుది కాదనీ, ఆ విషయాన్ని ఆయన పరిపాలకులకు వదిలివేయవచ్చనీ పేర్కొన్నారు. (స్వ. వి.)

గుంటూరు సర్కిల్ చేనేత ప్రతినిధులు

గుంటూరు, ఆగస్టు 14: గుంటూరు సర్కిల్ చేనేత సహకారసంఘాల ప్రతినిధుల సమావేశం మొన్న సాయంకాలం శ్రీ గురవయ్య హైస్కూలు భవనంలో గుంటూరు సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ కె. నారాయణాచార్యులుగారి అధ్యక్షతన జరిగింది. దామర్ల రమాకాంతిరావు, ప్రగడ కోటయ్యగారలు హాజరైనారు.

సెస్సుప్రణాళికలను అమలుపర్చటంలో సహాయపడుటకు ప్రతి జిల్లాకు ఏర్పడవలసిన ప్రమాణ నిర్ణయ సంఘంకు (స్టాండర్ డైజేషన్ కమిటీ) గుంటూరు సర్కిల్ నుంచి గుంటూరుపట్టణ చేనేత సహకార సంఘాధ్యక్షుడు ఆకురాతి అంజనేయులుగారిని ఎన్నుకున్నారు.

ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు సెంట్రల్ బ్యాంకులనుంచి అవసరమగు పెట్టుబడిని అప్పుగా ఇప్పించవలసిన అవసరాన్ని గూర్చి మాట్లాడుతూ ప్రగడ కోటయ్యగారు ఆంధ్రప్రభుత్వానికి తాము కేంద్ర పరిశ్రమలమంత్రి కృష్ణమాచారిగారితో జరిపిన సంప్రదింపులను గురించి వ్రాశామనీ, ఈ విషయంలో ఆంధ్రదేశ చేనేత సహకార సంఘం కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనీ వివరించారు.

ఆంధ్రదేశ చేనేత సహకార సంఘాధ్యక్షుడు దామర్ల రమాకాంతరావుగారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రాథమిక సంఘాల ఆర్థిక పరిస్థితులను గూర్చి తెలుసుకొంటున్నామనీ, అన్ని వివరాలు చేరిన తర్వాత ప్రాథమిక సంఘాల అవసరాలను వివరిస్తూ ప్రభుత్వానికి నివేదిస్తామనీ, అవసరమైతే ఇండియా ప్రభుత్వంవద్దకు రాయబారం పంపుతామనీ అన్నారు.

ప్రాథమిక సంఘాలకు గుడ్డల విడుదల విషయంలో సహాయపడటానికి కొన్ని రకాల బట్టలకు కంట్రాక్టు ఇస్తున్నామనీ, ఈ అవకాశాన్ని జిల్లాలోని సంఘాలు వినియోగించుకోవాలనీ కోరారు.

డిప్యూటీ రిజిస్ట్రార్ నారాయణాచార్యులుగారు ప్రాథమిక సంఘాలు సెస్సుప్రణాళికలను బాగా వినియోగించుకోవాలన్నారు.

ఆకురాతి అంజనేయులుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

చైనాకు ఎగుమతయే పొగాకు కోటాలు

గుంటూరు, ఆగస్టు 16: ఆంధ్రరాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సంఘ కార్యదర్శి శ్రీ కొచాన సుబ్బారావుగారు యీలా వ్రాస్తున్నారు:

రాయబార వర్గం వారు చైనాతో ఏర్పాటు చేసుకొనివచ్చిన వర్తకపు ఒడంబడిక బాపతు 2 వేల టన్నుల (1958 నాటి బారన్ వర్జినియా ఎఫ్. సి. వి.) పొగాకు కోటాను రైతులకు, వర్తకులందరికీ న్యాయం జరుగునట్లు పంపిణీచేసే విధానాన్ని ఆలోచించుటకు యేర్పడిన ప్రతినిధు లందరము నిన్న, మొన్న సమావేశమై చర్చించాము. ఆగస్టు 31 లోగా ఎగుమతి కావలసిన మొదటి 9 వేల బేళ్లు ప్రభుత్వంవారి రిచ్చిన జాబితాలోగలవర్తకులు వద్దినుండి తీసుకొనుటకున్ను, సెప్టెంబర్ ఆఖరులోగా ఎగుమతి చేయవలసిన 9 వేల బేళ్లలో మొదట రైతులవద్ద యున్న పరుకునంతయూ తీసుకొనుటకున్ను, యింకా కోటా మిగిలియున్నట్లయితే బి. 1. బాండ్‌లేని చిన్నవర్తకుల వద్దనూ, అదియూ చాలబట్లయితే మొదట జాబితాలో చేరని పెద్దవర్తకులనుండి తీసుకొనుటకు ఏకగ్రీవంగా నిర్ణయించబడింది.

"1953 లో ఉత్పత్తి చేయబడిన బ్యారన్ వర్జీనియా (ఎఫ్. సి. వి) పొగాకు ఎవరివద్ద ఏయే గ్రేడులు ఎంతెంత నిల్వయున్నదో ఆగస్టు 28లోగా జాబితా తయారు చేస్తారు. గనుక రైతులు, వర్తకులు తమవద్దగల పొగాకు నిల్వలు గ్రేడ్ వారీగా ఎన్నికోసారు ఉద్యోగులకు ఎంటనే వ్రాతపూర్వకంగా తెలియజేయుట అవసరం. యీ నిల్వలకు బదార్లుగా కొనుగోలుచేయుటకు అధికారిగారికి తెలియజేసే మొత్తం ఎంతకొట్టా నిర్ణయించబడినదో తెలియజేస్తారు. ఆ వెంటనే మీ పొగాకును మీకు సమ్మతమైన లైసెన్సుదారు ద్వారా (గ్రేడ్, రిజైయింగ్ చేయించుకొని సెప్టెంబరు 10 వ తేదీలోగా ఎగుమతికి అప్పగించాలి.

ఎన్నైజ్ ఉద్యోగులకు మీ నిల్వల వివరాలు తెలియజేయకపోయినా, మీ స్వంత బాధ్యతతో (గ్రేడింగ్ రిజైయింగ్ పూర్తి చేసి పెట్టుకొంటే సెప్టెంబరు 10 లోగా అప్పగించినట్లయినా మీ కిచ్చినలైసెన్సులో మార్పు చేయవలసిన పరిస్థితి తప్పవు కమ్మనుకు. గనుక యీ కోరికను మన్నించి నిర్ణయించబడిన తేదీలోగా మీ పొగాకు నిల్వలు తెలియజేయగలరు.

"ఎగుమతి కొటాలు నిర్ణయించబడినవి కనుక ఎగుమతి వర్తకులు తమ కొటాకు సరిపడు పొగాకు కొనుగోలుచేయుటకు ఏర్పాటు చేసుకొనగలరు. ఈ విషయమై ఆంధ్రప్రభుత్వం వారు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంవారి అనుమతి పొందినారు.

ఈ ఏడేళ్లలో దేశవ్యాప్తంగా సాధింపబడిన అభివృద్ధి

స్వాతంత్ర్యోత్సవసభలలో సమీక్ష

విజయవాడ

హైహింద్ యువకక్లబ్ అధ్వర్యాన జరిగిన స్వాతంత్ర్యదినోత్సవంలో శ్రీ కొంకిమళ్లి నాగభూషణంగారు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మిఠాయిలు పంచారు. తర్వాత కోర్యదర్శి కె. కృష్ణమూర్తిగారి వందన సమర్పణతో ఉత్సవం ముగిసింది.

ఉడ్ పేట అది ఆంధ్ర ప్రాథమిక పాఠశాలా ప్రాంగణంలో గడ్డం జోనాతాన్ గారు జాతీయ పతాకాన్ను ఎగురవేశారు. ఎం. అబ్రహాంగారి అధ్యక్షతన జరిగిన సభలో జోనతాన్, ఎం. జె. లాజరస్ గారలు ప్రసంగించారు. డి. పాల్కస్ గారి వందనాలతో సభ ముగిసింది.

సుందరమ్ గ్రామోద్యోగీయ కళాశాల పూర్వ విద్యార్థులు కళాశాల భవనంలో సమావేశమై ఉత్సవాన్ని జరిపారు. బొడ్డిపాటి పూర్ణసుందరరావు గారు పతాకాన్ని ఎగురవేశారు. వలభోజ్యుల శివరామ బ్రహ్మశాస్త్రి, బుగ్గా నాగేశ్వరశాస్త్రిగారలు ఉపన్యసించారు.

నెహ్రూ నగర్ సేవాసంఘ అధ్వర్యాన జరిగిన ఉత్సవంలో నెహ్రూ నగర్ గ్రంథాలయంవద్ద పోలూరి నరసింహంగారిచే పతాక ప్రతిష్ఠ జరపబడింది. వై. జె. రత్నం, టి. రాఘవరావు, ఎన్. వెంకటేశ్వరరావుగారలు మాట్లాడారు. శాలేంద్ర శేఖర శాస్త్రిగారుకూడా ప్రసంగించినమీదట పళాలాంధ్ర నిర్మాణానికి సంయుక్త కార్యక్రమాన్ని నిర్ణయించవలసిందిగా తీర్మానించారు.

విశాఖపట్టణం

స్థానికంగా ఉన్న ప్రేమసమాజ్ ఆశ్రమంలో స్వాతంత్ర్యోత్సవం ప్రభాత్ భేరితో ప్రారంభిస్తైంది. దైవప్రార్థన, గీతాపారాయణం జరగాయి. శ్రీమతి కంచర్ల అన్నపూర్ణమ్మగారు పతాకప్రతిష్ఠ చేశారు. పిల్లలకు పండ్లు పంచారు. మాతృయజ్ఞానంతరం పేదలకు అన్నదానంజరిగింది. సాయంత్రం పురపాలక సంఘాధ్యక్షుడు ఎ. ఎ. భానోజీరావుగారి అధ్యక్షతన జరిగినసభలో ప్రొఫెసర్ ఎస్. వెంకటరామన్, రాంభట్ల లక్ష్మీనారాయణ మాట్లాడారు. డాక్టరు సి. కె. పద్మనాభమీనన్ గారి వందన సమర్పణానంతరం ప్రేమసమాజ బాలికలు 'స్వతంత్రం' అనే బుర్రకథ చెప్పారు.

రాజమండ్రి

రాజమండ్రి గౌతమీ జీవకారుణ్య సంఘంలో ఉదయం కొత్తి వీర్రాజుగారి నాయకత్వాన వగర సంకీర్తన జరిగింది. మునిసిపల్ చైర్మన్ ఎ.బి. నాగేశ్వరరావుగారు జాతీయ జెండాను ఎగురవేశారు. ఉదయం 8 గంటలనుంచి 11 గంటలవరకూ మాతృయజ్ఞం జరిగింది.

బందరు

పస్తుము స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా విద్యార్థి కాంగ్రెసు కార్యాలయంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సభ్యుడు విన్నకోట రామలింగంగారు పతాకాన్ని యెగురవేశారు. మధ్యాహ్నం పురమందిరంలో పట్టణ విద్యార్థి కాంగ్రెసు అధ్వర్యాన జరిగిన సభకు 'ఆంధ్రా' సహాయ సంపాదకులు జొన్నల రాధాకృష్ణారెడ్డిగారు అధ్యక్షత వహించారు. శ్రీ చిట్లా బాలకృష్ణశాస్త్రి, జిల్లా విద్యార్థి కాంగ్రెసు అధ్యక్షుడు అడపల్లి వెంకటేశ్వరరావు, పట్టణ కాంగ్రెసు సభ్యులు కార్యదర్శి ఎస్. నాగేశ్వరరావు, పట్టణ విద్యార్థి కాంగ్రెసు అధ్యక్షుడు ఎస్. గోపాలకృష్ణమూర్తిగారలు మాట్లాడారు.

తిరుపతి

పస్తుము స్వాతంత్ర్యదినోత్సవం తిరుపతిలో జరుపబడింది. తిరుపతి కాంగ్రెసు సభ్యులు, తిరుపతి గ్రామసంఘం ఆధ్వర్యంపై లాల్ బహదూర్ శాస్త్రి స్కూల్ ఎదుట జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం సమావేశం అధ్యక్షతన వహించారు. తిరుపతి రెవిన్యూడివిజన్ పరిషత్తు సి. అన్నారావుగారు జాతీయ పతాకాన్ని ప్రతిష్ఠించారు. సాయంత్రం ఇక్కడకు మంత్రి డి. సంజీవయ్యగారు వచ్చారు.

గుంతకల్లు

హరిజనబాలుర వసతిగృహమునందు స్వాతంత్ర్య దినోత్సవం యల్లప్పగారి అధ్యక్షతన జరిగింది. మేనేజర్ ఎస్. రాజారావుగారు మాటలాడారు. బాలబాలికలకు మిఠాయి పంచారు.

రాయదుర్గం

స్థానిక శాసనసభ్యుడు వాగధూషణంగారు ప్రాథమిక పాఠశాలా ప్రాంగణంలో పతాకాన్ని ఎగురవేశారు. సాయంకాలం స్వాతంత్ర్యోత్సవం సందర్భంగా జరిగిన సభకు తహసీల్దారు అధ్యక్షత వహించారు. ఎస్. సుందరరావ్, పి. జగన్నాథ్ సింగ్, ఆర్. పద్మనాభరావు, కె. జగన్నాథశాస్త్రి, ఎ. సీతారామయ్యగారలు ఉపన్యసించారు. పట్టణ కాంగ్రెసు కార్యదర్శి టి. అళ్లిద్దినారాయణగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

బంగోలు

స్థానిక యువజన సాంస్కృతిక సమితివారి యాజమాన్యమున గాంధీ పార్కులో శ్రీ ఎస్. సీతారామయ్య నాయుడుగారు పతాకప్రతిష్ఠ గావించారు. పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు. సాయంత్రం సభకు శ్రీ ఎన్. జనార్దనరావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ రాఘవయ్యగారు పుపన్యసించారు. ఈ సందర్భంలో జరిగిన వక్తృత్వం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు డా॥ జి. రాఘవాచార్యులుగారు బహుమతులు పంచిపెట్టారు. శ్రీ యడివల్లి వెంకటశేషయ్యగారి వందనములతో సభముగిసింది.

బంగోలు పురపాలక సంఘం తిరుపతి చైర్మన్ శ్రీ తాతా లక్ష్మీనరసింహస్వామిగారి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ టి. కృష్ణమూర్తిగారు, శ్రీ రాఘవరావుగారు, శ్రీ వెన్నెలగంటి సూర్యనారాయణగారు, శ్రీ ఆర్. ఎస్. రామచంద్రరావుగారు పుపన్యసించారు.

శ్రీ మంచర్ల వెంకటేశ్వర్లుగారు పతాకప్రతిష్ఠ గావించారు. శ్రీ యస్. సీతారామయ్య నాయుడుగారు బహుమతులు పంచారు. శ్రీ ఎస్. వి. జగ్గారావు నాయుడుగారు (కిమామనరు) వందనములతో సభముగిసింది.

బంగోలు రైల్వేస్టేషనులో శ్రీ మేకా సత్యనారాయణగారు హరిజన హాస్టలులో శ్రీ తోటా రంగారావు రావు నాయుడుగారు, థక్కర్ బాబా బాలికా హాస్టల్‌లో కుమారి చింతా భాగ్యవతిగారు పతాకప్రతిష్ఠజరిపారు. శ్రీయుతులు రావూరి రత్నం, బంకి కృష్ణయ్య, బి. సి. శేషవరావు, పేముల నాగరత్నమ్మ, ఎస్. జ్ఞానసుందరం, కుమారి పి. పద్మిని సభలో పుపన్యసించారు.

నరసాపురం

స్వాతంత్ర్య దిన పుత్సవములు యిచ్చట చాలా శోభయమానంగా జరిగాయి. టైలరు హైస్కూలు వద్ద ఆర్. డి. బి. శ్రీ బి. ఎస్. జయసింహంగారిచే జండా ప్రతిష్ఠాపన జరిగిన అనంతరం జి. మాణిక్యం గుప్తగారి అధ్యక్షతను సభ జరుపబడింది. పంచాయితీ బోర్డు ఆఫీసువద్ద, నరసాపూర్ సాపల్ అండు ఎల్ ఛేరు సెంటరు వద్ద పంచాయితీబోర్డు అధ్యక్షుడు జక్కం సుబ్బారావుగారిచే జండా ప్రతిష్ఠ జరుపబడింది. రెవిన్యూ ఉద్యోగులు, పంచాయితీబోరు ఉద్యోగులు టైలరు హైస్కూల్ స్కౌట్సు, కబ్సు చాలామంది బాలికలు, బోర్డు ఎలిమెంట్రీ స్కూళ్లి బాలబాలికలు జండాలతోను, బ్యాండు మేళములతోను పట్టణ వీధులలో పూరేగుతూ పంచాయితీబోర్డు విశ్రాంతి భవనమువద్దకు చేరారు. అచ్చట బి. ఎస్. జయసింహంగారు జండా ప్రతిష్ఠ చేశారు. బాలబాలికలకు హైస్కూలువారు, పంచాయితీ బోర్డువారు మిఠాయిలు పంచిపెట్టారు. సాయంకాలము నర్సాపూర్ సోపల్ ఎల్ ఛేరు సెంటరులో అంజాల వెంకట్రాయుడుగారి అధ్యక్షతను సంగీత కార్యక్రమములు జరిగాయి. హైస్కూలు స్కౌట్సు కేంపైరు, విచిత్ర వేషములు, వినోద ప్రదర్శనములు ప్రదర్శించారు. కాలేజి విద్యార్థులు సంగీత కార్యక్రమాలు జరిపారు. తోటేటి పేర్రాజుగారి అధ్యక్షతను గాంధీ బజారులో సభ జరిగింది. పరకాల శేషావతారం, కొమాని సత్యనారాయణ, అల్లిశాసు దేవరావుగారలు ఉపన్యసించారు.

కలకత్తా ఆదిఆంధ్రుల స్వాతంత్ర్యోత్సవ వేడుకలు

కలకత్తా, ఆగస్టు 17:

కలకత్తాలో నివసిస్తున్న సోంపేట, బరంపురం తాలూకాల హరిజనులు శ్రీ వీర ఆది ఆంధ్రసంఘం పేరుతో స్వాతంత్ర్య దినోత్సవాన్ని సంఘభవనంలో జరిపారు. ఎలెనీపార్కులో జరిగిన బహిరంగసభకు ఎలగాడపంకట స్వామిగారు అధ్యక్షత వహించారు. జి. పాపయ్య, బి. వల్లభిరావు, డి. లక్ష్మయ్య, జి. లక్ష్మయ్య, రాగిబాబు ఎం. కృష్ణారావు, జి. ముకుందం, కొప్పల జంగమేశ్వరరావు గారలు మాటాడారు. సంఘాగ్రేసరులు వందన సమర్పణతో సభ ముగిసింది.

ఆంధ్ర "పవర్ సిస్టమ్ ఉద్యోగుల" సంఘం

విజయవాడ, ఆగస్టు 17: ఆంధ్ర పవరు సిస్టం కార్యాలయ ఉద్యోగుల రిక్రియేషనుక్లబ్బు పస్తుమవార్షికోత్సవం మూపరిం టెండెంటు యింజనీరు శ్రీ వి. పప్పుగారి అధ్యక్షతన మొన్న జరిగింది శ్రీయుతులు వి. శ్రీకంఠన్. జె. జగన్నాథరావు, ఎ. నాగేశ్వరరావుగారలు ప్రసంగించిన అనంతరం, నాటక ప్రదర్శన, పాటకచ్చేరి జరిగింది.

శ్రీ పి. కుటుంబరావుగారి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

విజయవాడ, ఆగస్టు 17: విన్నకంపెనీ ప్రతినిధిగా విజయవాడలో 19 సంవత్సరములనుండి వుండి ఈరోజున విన్నకంపెనీ, డిస్ట్రిబ్యూటర్లలో భాగస్వామిగా తీసుకొబడిన శ్రీ పి. కె. రామనందరావుగారి గౌరవార్థం నిన్న రాత్రి శ్రీ కన్యాకాపరమేశ్వరి అన్నసత్రం భవనంలో స్థానిక విన్నీ వర్తకులు విందు చేశారు.

శ్రీ బంకాయల వీరరాఘవయ్యగారి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీయుతులు వల్లభజోశ్యుల, సుదేవాడ వీరరాజు, కిడారు వీరంగేశులు, చింతా పద్మనాభరావు గారలు శ్రీ రామచంద్రరావుగారిని అభినందిస్తూ ప్రసంగించారు.

(సమ్మి వి.)

విజయవాడ లెఖ:

కృష్ణానదీతీరానవున్న విజయవాడ పట్టణానికి నీళ్లసప్లయి సమస్య

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విజయవాడ పట్టణం ప్రక్కగా పావన కృష్ణవేణి ప్రవహిస్తున్నది. విజయవాడ పౌరులు కృష్ణనీటిని త్రాగుతున్నారు. ఇంతికాలంగా పుష్కలంగా లభించిన మంచినీరు ఈ మధ్య ఒక సంవత్సరం నుండి కొంచెం తగ్గిందనే చెప్పాలి.

మంది ఎక్కువైతే, మజ్జిగ పల్చనౌతుంది అనే సామెతమనకు వుండనే వున్నది. విజయవాడలో గత రెండు సంవత్సరాలలోను అదనంగా 1500 పంపులు యిస్కీకు యిచ్చారు. అంతివరకు 2500 పంపుల ద్వారా నీరు అందజేయబడుతుంటే ఇప్పుడు 4000 పంపుల ద్వారా అదే మెత్తము నీరు పంచబడుతున్నది. ఫలితంగా పంపుల్లోనుండి వచ్చేనీరు తక్కువయింది. ధార తగ్గుతుంది. అరగంట కూచుంటేగాని ఒక బిందెడు నీళ్లు రావు.

నాల్గు సంవత్సరాల క్రితం పట్టణానికి సప్లయి చేయబడుతూ వచ్చిన 25 లక్షల గ్యాలనుల నీళ్ళే ఈనాడుకూడా సప్లయి చేయబడుతున్నవి. నీళ్లి మొత్తం పెరగ లేదు. ఏమైనా కొంచెం తగ్గి వుంటే వుండివచ్చు.

లక్షన్నరి జనాభాను దృష్టిలో నుంచుకొని ఆ నాడు రోజుకు 25 లక్షల గ్యాలనుల నీళ్లి సప్లయి చేయడానికి ఏర్పాట్లు జరిగినవి. కాని, ఈ నాడు జనాభా పెరిగింది. ఇళ్లి పంపుల సంఖ్య పెరిగింది నీళ్లి మొత్తం మాత్రం పెరగ లేదు.

అతిత్వరలోనే పట్టణం అభివృద్ధి అయి జనాభా పెరిగి నీళ్లి అవసరం ఎక్కువవుతుందనే అభిప్రాయంతో నాలుగు సంవత్సరాల క్రితం విజయవాడ పట్టణానికి మంచినీళ్లి సప్లయికి ఒక సమగ్ర పథకం తయారుచేయించడానికి కొంత ఇంజనీరింగు సిబ్బంది యేర్పాటు చేయబడింది. వారు రెండుసంవత్సరాలు కృషిచేసి రెండులక్షల రూపాయల ఖర్చుతో ఒక సమగ్రపథకం తయారు చేశారు. దీనితోపాటుగా మరుగు మురుగునీటి పారుదల పథకం కూడా తయారుచేశారు.

పథకం తయారుచేయడం రెండు సంవత్సరాలక్రితమే పూర్తి అయినా ఇంతివరకు అమలుజరపటానికి పూనుకున్న నాథుడు లేడు అందుకు దోహదము చేసిన ప్రభుత్వమూలేదు.

సమగ్ర మంచినీటిస్కీము 8 లక్షల జనాభాకు రోజుకు తలకు 30 గ్యాలనులచొప్పున నీరు అందించడానికి ఉద్దేశింపబడింది. దీని మొత్తం ఖర్చు 78 లక్షల రూపాయలవుతుందని అంచనా వేయబడింది.

ఈపథకంలో ఒక సుగుణంవుంది. పూర్తిపథకం ఒక్కసారిగా అమలుకు పూనుకోవలసరం లేకుండా భాగాలు, భాగాలుగా అమలుపరచవచ్చు. తక్షణము అభోగం పథకంవలన ప్రజలు ఫలితాలు అనుభవించవచ్చు.

ప్రస్తుతం పట్టణం మొత్తానికి రెండు రిజర్వాయర్లనుండి నీరు సప్లయి చేయబడుతున్నది.

ఇందులో గాంధీనగరం, గవర్నరుపేట, సత్యనారాయణపురం, హనుమాన్లుపేట మొదలయినవన్నీ కొత్త పట్టణం. గవర్నరుపేటకంటె గాంధీనగరం, అంతికంటె సత్యనారాయణపురంప్రాంతం పలం. అందువలన గవర్నరుపేటలో ప్రొద్దున నీళ్లు కొద్దిగా మాత్రమే వస్తుంటే, సత్యనారాయణపురంలో రోజుకు 20 గంటలు పుష్కలంగా నీళ్ళువస్తవి. ఈ హెచ్చుతగ్గులను సమానం చేయడానికైనా అధికారులు పూనుకోరు. నీరు వచ్చేకాలాన్ని పంచుకుంటే ఈ భేదం కొంచెం తగ్గించుకోవచ్చు.

ఈ పేపరిలో గవర్నరుపేట గాంధీనగరం ప్రాంతాలలో ఉదయం నీరు చాల సన్నగావస్తేది" కారణం ఏమిటని అధికారులను విచారిస్తే పేపరి కొవటంవలన బావులలో - స్కీముకు సంబంధించిన బావులలో - ఊట తగ్గిందని సమాధానం యిచ్చారు. తీరా ఈవిషయం విచారిస్తే ఈ తగ్గిన నీటి మొత్తం మహాప్రయోజనే నాలుగైదు వేల గ్యాలన్లకుమించి లేదని, విపరీతంగా యిచ్చిన కొత్తపంపులే కారణంగానీ మరొకటి కాదని అర్థమయింది. 25 లక్షలలో 5 లేదా ఎన్నో వంతు!

గాంధీనగరం, గవర్నరుపేట, సత్యనారాయణపురం - కొత్తపట్టణానికి రోజుకు సుమారు 12 లక్షల గ్యాలనులనీళ్లు అందించబడుతున్నది. ఇచ్చిన పంపుల సంఖ్య ఎక్కువ కారణంగా పంపుల్లోవచ్చే నీళ్లు తగ్గిపోయినవి.

మంచినీటి సప్లయికి సమగ్రపథకాలలో ముందు భాగంగా ఒక స్కీము తయారుచేయబడింది. ఈ స్కీముద్వారా అదనంగా రోజుకు 25 లక్షల గ్యాలనులనీళ్లి సప్లయిచేయవచ్చు. ఈస్కీము ప్రకారం కృష్ణలంకలో బోరింగు నూతులుత్రవ్వరాదు పంపుసెట్లద్వారా నీళ్లుతోడి పట్టణానికి సప్లయి చేయిస్తారు.

ఈ స్కీముకు మొత్తం 4.85 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది. ఇది అమలు చేయడానికి డిసెంబరునుంచి పనులు ఖరువరకు- ఎండాకాలం పట్టుతుంది.

పట్టణానికి ఈ నాడు 25 లక్షల గ్యాలనులు యిస్తున్నారు. ఈ [illegible] అమలు జరిగిన అనంతరం 50 లక్షల గ్యాలనుల నీరు అందజేయడానికి పీటపడుతుంది. అప్పుడు పట్టణాన్ని రెండు భాగాలుగా విభజించి ఇప్పటి రిజర్వాయర్లలో పాత పట్టణానికి 25 లక్షల గ్యాలనులు, క్రొత్తస్కీముతో కొత్త పట్టణానికి 25 లక్షల గ్యాలనులు అందించవచ్చు. అంటే యిప్పటి సప్లయి సమానంగా రెట్టింపు కావ్యబడుతుంది.

పట్టణమంతా క్రొత్తస్కీముకు అయ్యేఖర్చులో కృష్ణలంకలో స్థలం స్వాధీనం చేసుకోవడం, నూతులు త్రవ్వటం, పంపుసెట్లు బిగించటం, యీ నీటికి గాంధీనగరం, సత్యనారాయణపురం, గవర్నరుపేటలకు 'నీటి మెయిన్లు' వేయడం మాత్రమే. ప్రస్తుతం నీళ్లు సప్లయిచేస్తున్న నీళ్ళసప్లయి ప్రణాళికను ఉపయోగించుకుంటూ, కొత్తగావేసే ప్రధాన నీళ్ళ గొట్టాలకు ఆ ప్రణాళికను కలుపుతారు.

అయితే, ఈ స్కీముకు కావలసిన సొమ్ము ఏమంత పెద్ద మొత్తంగాదు. పట్టణాలలో మంచినీళ్ళ సప్లయిప్రణాళికల అమలుకుగాను ప్లానింగు కమిషను కొంత మొత్తాన్ని కేటాయించింది. అందులో మన రాష్ట్రానికి కొంత మొత్తం కేటాయించబడింది. యీ స్కీముకు కావలసిన 5 లక్షల రూపాయలలో సగం యీ కేటాయింపునుండి సంపాదించడానికి కృషి జరగాలి. పట్టణం అభివృద్ధిని దృష్టిలోనుంచుకొని రాజకీయాలు విడిచి, ఆంధ్రప్రభుత్వం యీ విషయంలో సహాయం చెయ్యాలి.

ఈ మధ్య విజయవాడ పురపాలక సంఘాధ్యక్షులు డాక్టరు చలపతిరావు గారు తెలియజేసినట్లు కమీషనర్లుగా ఐ. ఏ. యస్. వారిని నియమించినా, లేక మంత్రి హోదాగల వారిని నియమించినా, ప్రభుత్వం పురపాలక సంఘానికి ఎక్కువమొత్తాలు గ్రాంట్లుగానూ, అప్పులుగాను యివ్వనంతవరకు అవి యేమీ ఉపయోగించవు.

ఈ అప్పులను తీర్చుకొనడానికి పురపాలక సంఘాలు తమ ఆదాయాన్ని అభివృద్ధి చేసుకోవాలి.

విజయవాడ పురపాలక సంఘానికి యీ మంచినీళ్ళ సప్లయి స్కీము అమలుకు ప్రభుత్వం ఋణంయిస్తే, ఆ నీటి నుంచే యీ ఋణం తీర్చుకొనే మార్గం వున్నది.

విజయవాడ పట్టణంలో మంచినీళ్ళ పంపుకు సెలకు పది అణాలు వసూలు చేస్తున్నారు. ఇంత తక్కువ మొత్తం ఆంధ్రదేశంలోనే గాదు, మరెక్కడా లేదని చెప్పినా అతిశయోక్తి గాదు. ఉదాహరణకు: రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్టణం, ఏలూరులలో యీ చార్జీ రెండురూపాయలు. యుద్ధం మొదలైన తిక్కట్టలు వుండేవి కాని అ తర్వాతి అన్ని పురపాలక సంఘాలు లాభాలు ఎక్కువ చేసుకొన్నవి.

గుంటూరు పట్టణంలో యిటీవలనే నీళ్ళ సప్లయి స్కీము అమలుజరిపారు. యిప్పుడిస్తున్నదే యిట్లకు పంపులు యివ్వడానికి పూనుకున్నారు. అక్కడ పంపుకు 5 రూపాయలు వసూలు చెయ్యాలని పురపాలకసంఘం నిర్ణయించింది.

రెండు సంవత్సరాల క్రితం యీ రేటును రూ. 0-10-0 నుంచి రూ. 1-4-0 కు పెంచవలసిందని అధికారులు పురపాలక సంఘానికి ఒక సూచన చేశారు. ఆ తర్వాతి ఒక తీర్మానం తీసుకోవలసివచ్చింది. కొన్ని అనులకు రాలేదు. అనులు సర్దాలని ఎవరికీ వున్నట్లుగాడు తోచదు.

కారణం పురపాలక సంఘ సమావేశంలో యీ రేటును హెచ్చిస్తూ తీర్మానంచేసి గజెటులో ప్రకటించిన అనంతరం మూడునెలల్లోగా ఏవైనా అత్యంతరాలు వుంటే వాటిని పరిశీలించి, పురపాలక సంఘం తిరిగి తమ నిర్ణయంచేసి తేదీ నిర్ణయించి ప్రభుత్వ గెజెటులో ప్రకటించాలి. అంటే పట్టుదలవుంటే, పురపాలక సంఘం తీర్మానం చేసిన తర్వాతి నాలుగునెలలలోగా ఈ నిర్ణయం అమలుకు రావడానికి అవకాశం వుంది. దాదాపు సంవత్సరం అరుమాసాలు అయినా ఈ తీర్మానం అమలుకు రాలేదంటే, లోపం ఎక్కడ వుందో అధికారులు కొంచెం శ్రద్ధగా పరిశీలించాలి.

ఈ పంపురేటును రూ. 1-4-0 కు పెంచితే, పురపాలక సంఘానికి యీ కొత్తగా సంవత్సరానికి అదనంగా రు. 80,000 లు ఆదాయం వస్తుంది. దీనిని ప్రభుత్వ ఋణానికి వాయిదాలుగా చెల్లించినా 10 సంవత్సరాలలోగా బాకీ తీరిపోతుంది.

పురపాలక సంఘ అధికారులు తక్షణం యీ స్కీము అమలుజరపడానికి పూనుకోవాలి. ప్రభుత్వంనుండి సహాయం వచ్చినా రాకపోయినా సాలుకు 8రి లక్షల ఆదాయం వచ్చే విజయవాడలాంటి పురపాలక సంఘం స్వంతంగానైనా ఈ స్కీము అమలు జరిపడానికి పూనుకోవాలి. అప్పుడైనా యీ స్కీముమీద ఖర్చుచేసే 5 లక్షల రూపాయలకు సాలుకు 80,000 రూపాయల ఆదాయం వస్తుంది. అంటే నూటికి 6 రూపాయల వడ్డీగిడుతుంది. ప్రభుత్వ ఋణాలలో గూడా యింత వడ్డీ రావడంలేదు.

2 లక్షల రూపాయల ఖర్చుతో, 2 సంవత్సరాల కాలంలో ఒక యింజనీరింగు సబ్ డివిజను తయారుచేసిన ఈ పథకం అమలుకు ఇప్పుడు పూనుకోనకపోయినట్లయితే, వచ్చే సంవత్సరం ఈ పథకాన్ని మూర్పులు చేర్పులతో తిరిగి సూర్యవలసి వుంటుంది. పట్టణానికి రోజుకురోజు చేరుతున్న క్రొత్తక్రొత్త ప్రాంతాలు, క్రొత్త క్రొత్త సమస్యలను మర్చిపోవడం సాధ్యంగాదు గదా! అంటే యీ పథకం తయారుచేయడానికి ఖర్చుచేసిన సొమ్ము దండుగ అవుతుందన్నమాట.

పచ్చే మూడేళ్లలో 350 గొట్టపుబావుల నిర్మాణం

వివిధరాష్ట్రాలకు నిర్ణయమైన కార్యక్రమం

న్యూఢిల్లీ, ఆగస్టు 18: 350 గొట్టపు బావులను తీసేటందుకు కావలసిన పరికరాలకోసం అమెరికాకు ఇదివరలో ఆర్డరు ఇవ్వబడింది. యీ సాధన సామగ్రి రెండునెలలో బొంబాయికి చేరుకు చేరవచ్చునని తెలుస్తున్నది. అవిరాగానే బొంబాయి రాష్ట్రంలోని ఖాందేష్ ప్రాంతంలో మొదట యీ బావులపని ఆరంభించబడుతుంది.

16 వివిధ రాష్ట్రాలలోను మొత్తం ఇలాంటి బావులు నిర్మించబడతాయి. మొత్తం మూడేళ్ల కాలంలో యీ పని ముగియవచ్చును. యీ కార్యక్రమం మొదటిదశలో బొంబాయి, మధ్యప్రదేశ్, కూచి, సౌరాష్ట్ర, భోపాల్, కేరళ, మద్రాసు, ఆంధ్రరాష్ట్రాలలో 100 బావులు, రెండవదశలో ఒరిస్సా, పశ్చిమబెంగాల్, అస్సాం, బీహార్ ఉత్తరప్రదేశ్, పంజాబ్, పెప్సూ రాజస్థానులలో 200 బావులు నిర్మించబడతాయి.

ఇండో అమెరికన్ టెక్నికల్ సహాయ కార్యక్రమంలో ఇది ఒక అంశం. అమెరికా ప్రభుత్వం ఇందుకు 45 లక్షల డాలర్లను వ్యయిస్తుంది. భారతప్రభుత్వము 120 లక్షల రూపాయలు అదనంగా ఖర్చు చేస్తుంది.

ఈ కార్యక్రమానికి కావలసిన సాంకేతిక నిపుణులు, సలహా సహాయుల కోసం పదిహేనుమంది క్రితం ఒక అమెరికన్ ఫిరంతో ఒక ఒప్పందం చేసుకొనబడింది;

ఈ పరిశోధనా కార్యక్రమం పద్ధతులు సరిగా లేకపోవటం వలన, యితర నీటి తీరువ విధానాలు లేక వ్యవసాయానికి ఇబ్బందికరంగా ఉన్న ప్రాంతాలకు ప్రయోజనం కలిగించాలని సంకల్పింపబడింది.

భారత భూగర్భశాస్త్ర పరిశీలకులు కొంతకాలంగా ప్రాథమిక పరిశోధనలు చేసి ఈ 16 రాష్ట్రాలలోను ఈ గొట్టపు బావుల అవసరంకల ప్రాంతాలను నిర్ణయంపై తుదినిర్ణయంచేసి ఆయా ప్రాంతాలను సెలక్టు చేస్తుంది.

భూగర్భంలో జలప్రవాహంవుండి, భూమి మంచిదయి, చౌకగా విద్యుచ్ఛక్తి ఉన్నచోట మైనరు ఇరిగేషన్‌కు గొట్టపు బావులు ముఖ్యమయిన నీటి తీరువలన్న విషయం అందరికీ తెలుసు.

ప్రస్తుతం, యీ గొట్టపు బావుల నిర్మాణ ప్రణాళిక ఉత్తర ప్రదేశ్, బీహార్, పంజాబ్, పెప్సూలలోని సింధూ గంగా మైదానానికి ప్రత్యేకించబడింది. ఈ ప్రణాళిక ప్రపంచంలోని యితరుల ప్రణాళికలలోకెల్ల పెద్దది అధికారులు అంటున్నారు. 1955 డిసెంబరువాటికి, యీ రాష్ట్రాలలో పని ముగిసిన తరువాతి పంచవర్ష ప్రణాళికలోని వ్యవసాయ భిక్షుద్ధి అంశంక్రింద దాదాపు 5000 కొత్తి గొట్టపు బావులు తీసినట్లు అవుతుంది. పంచవర్ష ప్రణాళిక ప్రారంభం కాకముందు 2500 బావులు ఉన్నవి.

ఐక్య ప్రజాఉద్యమ కార్యకర్తల సభ

కాకినాడ, ఆగస్టు 16: ఐక్య ప్రజాఉద్యమ కార్యకర్తల రాష్ట్రసభ ఈ నెల 21, 22 తేదీలలో కాకినాడ బందరుగారి సత్రంలో జరుగుతుందని ఆహ్వాన సంఘంవారు ప్రకటిస్తున్నారు.

ఈ సమావేశాన్ని ముఖ్యంగా గోపరాజు రామచంద్రరావు, సి. వి. కె. రావు, కొర్రపాటి పట్టాభిరామయ్యగారలు జరుపుతున్నారు. 21 వ తేదీ ఉదయం 9 గంటలనుంచి 12 గంటల వరకు ప్రతినిధుల సమావేశం జరుగుతుంది. 22 వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 11 గంటలవరకు తీర్మానాలు, కమిటీల ఎన్నికలు కార్యక్రమాలు. సాయంకాలం 5 గంటలకు సాంబమూర్తిపార్కులో బహిరంగసభ జరుగుతుంది.

బ్యాంక్ ఆఫ్ బరోడా, లిమిటెడ్.
(స్థాపన : 1908)

అనుమతిపొందిన మూలధనం	...	రు. 2,40,00,000
జారీచేసి, చందాచేసిన మూలధనం	...	రు. 2,00,00,000
చెల్లింపబడిన మూలధనం	...	రు. 1,00,00,000
రిజర్వు నిధులు	...	రు. 1,28,00,000

హెడ్ ఆఫీసు : బరోడా

మద్రాసు ఆఫీసు : నం. 1 ఎర్రబాలుచెట్టి వీధి, మద్రాసు 1.

1 నుంచి 12 నెలలవరకు చిన్నవాయిదా డిపాజిట్లు అంగీకరింపబడును.

దరఖాస్తుమీద వడ్డీరేట్లు తెలుసుకొనవచ్చును.

సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు : నంబరు నకు 2½ వడ్డీ ఇవ్వబడును. వారమున కొకసారి విత్‌డ్రాయిచ్చు - అయితే విత్‌డ్రాచేయు మొత్తమునకు పరిమితిలేదు.

ముఖ్యమైన విదేశకేంద్రముల కన్సిగ్నీమీద లెటర్సు ఆఫ్ క్రెడిట్ యివ్వబడును.

విదేశ విడ్డుల వ్యాపారము చేయబడును.

అన్నివిధములైన దేశీయ-విదేశీయ బ్యాంకింగ్ వ్యాపారం చేయబడును.

ఎస్. రామస్వామి, మేనేజరు, మద్రాసు ఆఫీసు. మాత్యు ఎస్. డి' సౌజ, జనరల్ మేనేజరు.

రోజంతా

ప్రొద్దున్న

హాయిగా

మధ్యాహ్నమున

నుండేటందుకు...

పడుకొనేటప్పుడు



చల్లగా చేయునటువంటియు, సువాసనతో గూడుకొన్నటువంటియునైన
హిమాలయా బుకే పౌడర్లను వాడండి
రెండు దివ్యమైన భ్రాస్‌మిక్ సరకులు

అన్నివిధ వాతావరణములలో దర్శనమును కాపాడేందుకు హిమాలయా బుకే స్నో

HBP. 10-X30 TL

నాకు అజీర్ణబాధ దుర్భరమౌతున్నది

"మెక్లీన్‌తో దానిని అణిచివేయి"



అజీర్ణదార తీవ్రతన్ని దుఃఖాలతో మొదలుపెడుతుంది; దాని మూలంగా మీరు దయను కోరిన వారిపట్ల కనికరపడమేకాక మీకు అట్టి దయమే కలిగిస్తుంది. మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరు నర్వరం దారావిముక్తి కొనగిలుతుంది. ఎందుకంటే అది అతిముఖ్యమైన పౌడరు. దీనిలో వివిధ వస్తువులు విడివైన పాళ్లలో పిత్తస్థానం శాస్త్రీయ మాత్రామిశ్రమాలు చేరి వున్నవి; అది మూడు పనులు చేస్తుంది—మృదువైన జీర్ణకోశానికి బలోపశమనం కలిగిస్తుంది, అమ్లత్వాన్ని విరిచి వేస్తుంది; దాదాపు అణచివేస్తుంది; మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరు పేదుచ్చో అడిగి కొనాలని కోరండి. ప్రతి పొట్టెలు మీద మచ్చిం పబడివుంటే 'Alex C. Maclean' 'అలెక్స్ సి. మెక్లీన్' అను అసలైన పంతకాన్ని జాగ్రత్తగా పరిశీలించి కొనాలి.

మెక్లీన్
బ్రాండ్ స్టమక్ పౌడర్ ఎల్లప్పుడూ ఒక సీసాను అందుబాటుగా ఉంచుకొ

'విద్యార్థులు ఆటలలో విరివిగా పాల్గొనాలి'

కే. వి. గోపాలస్వామిగారి ఉద్బోధ

నర్సారావుపేట, ఆగస్టు 18: శ్రీ సుబ్బరాయ, నారాయణ కళాశాలలో 11వ తేదీన సాయంత్రం 4 గంటలకు ఆంధ్ర విశ్వకళా పరిషత్తు రిజిస్ట్రార్ కె. వి. గోపాలస్వామినాయుడు గారు కళాశాల విద్యార్థుల సాంఘిక సేవకుల దళానికి ప్రారంభోత్సవం చేశారు.

ఎంతబుద్ధిబలాన్ని సంపాదించినా, ఈ ఆధునిక సమాజంలో శారీరక శక్తి ఎంతో అవసరమనీ, విద్యార్థులు సోమరులుగా ఉండక, ఆటపాటలలో విరివిగా పాల్గొనాలనీ గోపాలస్వామి నాయుడుగారు ఉద్బోధించారు.

కళాశాల చరిత్ర సంఘాన్ని కూడా ప్రారంభిస్తూ ఆధునిక పరిశోధనలతో అమర్చబడిన ఆధునిక నాటకరంగాలలోని ఉపయోగ నిరుపయోగాలను తెలియజేశారు. బహిరంగ థియేటర్లే ఉత్తమమైన వన్నారు.

విద్యార్థి సంఘ కార్యదర్శి జి. రామకృష్ణయ్యగారు స్వాగతమిచ్చారు. ప్రిన్సిపాల్ ఐ. రంగనాయకులుగారు అధ్యక్షత వహించారు.

ప్రిన్సిపాల్ కళాశాల భవనాలను, లేబరేటరీలను రిజిస్ట్రార్‌కు చూపిన తర్వాత, వారి గౌరవార్థం ఒక తేనీటి విందును కళాశాల కమిటీ ఏర్పాటు చేసింది. కళాశాల కమిటీ కార్యదర్శి ఎన్. సుబ్బారాయుడు శ్రేష్ఠి గారు కళాశాల విషయంలో జరిగిన పనిని వివరించి రిజిస్ట్రార్‌కు తెలియజేశారు. (స్వ. వి.)

తెలంగాణా బెస్తమహాజన సంఘం

మద్రాసు, ఆగస్టు 16: అఖిలభారత వెనుకబడినజాతుల విచారణ సంఘం ప్రస్తుతం దేశమంతటా పర్యటిస్తూ, ఆ జాతులవివరాలూ సమస్యలూ సేకరిస్తూవున్నదనీ, వారు త్వరలోనే హైదరాబాదుకుగూడ రాగలరనీ, అలా వచ్చినప్పుడు నల్లగొండ, వరంగల్లు, ఖమ్మం మెట్టుబస్తీరా తెలంగాణా జిల్లాలలోని బెస్తకులస్థు లందరూ వ్యక్తిగతంగానూ, సంఘాలరూపంగానూ తమ తమ పరిస్థితులను ఆ విచారణ సంఘంవారికి పస్తరంగా నివేదించుకోవలసిందిగా తెలంగాణా బెస్తమహాజనసంఘ అధ్యక్షులు పలస్థు లందరికీ విజ్ఞప్తి చేస్తున్నారు.

హైద్రాబాద్‌లో ఒక మూల పాక్ పతాకం

పోలీసుల జాగ్రతచర్య

హైదరాబాదు, ఆగస్టు 18: రాజధానిలో ఒక ప్రాంతమందు (గోషామహల్) ఎగురవేయబడి యుండిన పాకిస్థాన్ జాతీయపతాకను పోలీసులు ఇవాళ లాగి పారవేశారు. మొన్న స్వతంత్రదినంనాడు ఆప్రాంతంలో ఎగురవేసిన భారత జాతీయపతాకం ఎగురుతూవుండిన జండా స్తంభంపైనే ఈపాకిస్థాన్ పతాకమూడ ఎగురుతూ వుండింది. రిజాకార్ల ప్రధాన కార్యస్థానం 'దారుస్సలాం' పోలీసుచర్యకు పూర్వపు రోజుల్లో ఈప్రాంతంలోనే ఉండేది.

ఈసంఘటన పర్యవసానంగా ఆప్రాంతంలో ముఖ్య మైన చోట్ల, జాగ్రత్తకోసమ్ము, పోలీసు కాపలా దళాలను పెట్టారు.

కౌలుదార్ల రక్షణ బిల్లు

విజయవాడ, ఆగస్టు 16: శ్రీ కంట్లా సూర్యనారాయణ ఎం. ఎల్. ఏ. గారిలా వ్రాస్తున్నారు: ప్రభుత్వం ప్రకటించిన బిల్లు కౌలుదార్లకన్న యినాందార్ రక్షణకే ఉద్దేశింపబడియున్నట్లున్నది. గతిలో తొలగింపబడ్డ రైతులకు రక్షణలేక పోవుటే గాక యీ చట్టం అమల్లోకి వచ్చే వరకు తొలగింపులు జరిగినా వాటికి ఈ చట్టం వర్తించదు. కౌలురేటు ప్రభుత్వం నిర్ణయించరేదు. ఇనాందార్ల పెయింటులో కోరిన కవులు బకాయిలు మొత్తం కవులుదార్లు కట్టాలని కోరబడింది. ముట్టిన మొత్తం కుయే యినాందారు రశీదులియ్యని పరిస్థితుల్లో బకాయి నిర్ధారణ యెలా చెయ్యడం? అట్టి సందర్భములో పెయింటులో కోరిన బకాయిల మొత్తం వెలించిన రైతుకు మాత్రమే రక్షణ అని చట్టం పేర్కొంటోంది. ఇది కేవలం ఇనాందారు రక్షణకు ఉద్దేశింపబడింది కాదా? 1947 నుండి తొలగించబడిన రైతులకు రక్షణ యిస్తూ అన్ని యినాములలోను కనుతిగ్గింపు చట్టక అమలు చెయ్యని పక్షములో ఆంధ్రదేశము అన్ని ప్రాంతములలోను ఉద్యమాలు ప్రారంభించబడవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. ఈ అశియ నిద్ర కోపము కరివెన యినాం రైతు పత్యేగ్రహం నిర్విరామముగా కొనసాగించబడగలదని ప్రభుత్వము గమనించాలి.

నా ఫుల్లార్డ్ నాకు సర్వప్రపంచం!



MUS 2606

5 వాల్వులు, 3 బ్యాండ్లు

ఎసి/డిసి. రిసీవరు రు. 250/-

వర్మన్ & కంపెని లిమిటెడ్

36, సెకండ్ లైన్ బీచ్,

మద్రాసు-1.

"గోదావరి ఆనకట్ట షట్టర్ల ఎత్తు రెట్టింపు చేయాలి"

పశ్చిమగోదావరిజిల్లా వ్యవసాయదారుల సభ తీర్మానాలు

ఇప్పూరు, తమ్మిలేటి రిజర్వాయర్లు ఎర్రకాల్వ స్కీం ద్వితీయప్రణాళికలో చేర్చాలని అభ్యర్థన

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, ఆగస్టు 16: పశ్చిమ గోదావరిజిల్లా అభివృద్ధి నిమిత్తం ఇప్పూరువద్ద గోదావరిదిపై రిజర్వాయర్, ఎర్రకాలువస్కీము, తిమ్మిలేరు రిజర్వాయర్, ఉప్పుటేరు రెగ్యులేటర్ నిర్మాణానికీ, కొల్లేటిముంపు నివారణానికీ సంబంధించిన పథకాలు, గోదావరి ఆనకట్ట షట్టర్ల ఎత్తు 3 అడుగులనుంచి 6 అడుగులకు పెంచుటకు ఒకపథకాన్ని రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చమని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ పశ్చిమ గోదావరిజిల్లా వ్యవసాయదారుల సంఘం తీర్మానించింది

పశ్చిమ గోదావరిజిల్లా వ్యవసాయదారులసంఘ కార్యవర్గంవారు ఈ నెల 12 వ తేదీన జిల్లాకలెక్టరు కార్యాలయంలో, కలెక్టరు శ్రీ జి సింహాద్రి గారి అధ్యక్షతన సమావేశమై ఈక్రింది తీర్మానాలు చేశారు. సమావేశానికి, శ్రీ జి. లక్ష్మయ్య నాయుడు, శ్రీ చింతలపాటి మూర్తిరాజు ఎం. ఎల్. ఏ. శ్రీ మొటపర్తి మాలేరావు ఎం. ఎల్. ఏ., శ్రీ గారపాటి సత్యనారాయణ ఎం. ఎల్. ఏ. శ్రీ బోళ్లి వెంకటసుబ్బారావు, శ్రీ కలిదిండి నరసరాజు, శ్రీ పట్టే పార్థసారథి, శ్రీ అ జరపు సుబ్బారావు, జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రీ డి. హనుమంతరావుగారలు హాజరయ్యారు.

1. ఇప్పేవలి అతివృష్టివల పశ్చిమ గోదావరి జిల్లాలో ముంపు సమస్యకు పాల్పడిన భూములకు, ప్రభుత్వంవారు పరం ఖరీదులకే ఎరువులు సరఫరా చేసి రైతులకు సహాయపడవలసిందిగా కోరారు.

2. మెరకపాపుతు పల్లపుభూములకు ప్రతి సంవత్సరము పాగనిటె దాఖాస్తులు చేయవలసిన ఆవశ్యకత లొలగించేందుకు, వానిని ఆయకట్టులో చేర్పించవలసిందిగానీ, అవిధంగా చేర్చలేగా దరఖాస్తులు లేకుండా సాగు చేసినప్పటికీ అపరాధపు పన్నులు విధించవలదనీ ప్రభుత్వాన్ని కోరారు.

3. వ్యవసాయ దార్లకు ఎరువు అప్పులతో రైతుకు కౌవలసిన ఏ యితర ఎరువైనా, అవగా నూపురు, అమోనియా, మిక్చరు వగైరా కొనుక్కొనే పరుపాయం కల్పించ వలసిందిగా కోరారు.

4. జిల్లాలో ప్రతిఫిర్కాలోనూ ఒక టిగాని, అవసరమున్న చోట్ల అంతకెక్కువగాగాని. పసువుల ఆస్పత్రులు ఏర్పాటు చేయవలసిందనీ, సంవత్సరంలో కొన్ని నెలల్లో పసువులన్నిమేత నిమిత్తం వేళ్ళే మెరక ప్రాంతంలో సంచారం చికిత్సాలయాలు ఏర్పాటు చేయవలసిందనీ ప్రభుత్వాన్ని కోరారు.

జిల్లాలోని లోకలైజేషన్ ప్రణాళికను పునర్విచారణ చేయించి, అన్ని ప్రాంతములనూ న్యాయము జరుగునట్లు చూడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరవలసింది.

6. రెండవ పంటకు అదనపు ప్రాంతాన్ని అమోదించటంలో సాంకేతిక నిపుణుల సలహాలను అతిక్రమించి యివ్వరాదనీ, ఆ ప్రకారము యివ్వబడే అదనపు ప్రాంతాన్ని ప్రధాన పంట కష్టమైన ప్రాంతములకే పరిమితం చేయవలసిందనీ ఈ సభవారు కోరుచున్నారు.

7. డెల్టాలోని కాలువలు మూసిన అనంతరము, ఏ పరిస్థితులలోనూ జూను 1వ తేదీని తప్పక తెరువబడవలెననీ మూయటానికి ముందు, యివ్వబడే చెరువుల వంతు, నాచుతీత నిర్ణీత కార్యక్రమం ప్రకారం జరిపించవలెననీ కోరారు.

8. పరిస్థితి పంట అందనాలు సకాలంలో అధికారులతుల సహాయంతో, పై అధికారులకు అందగల పథకం చేయించవలసిందిగా కోరారు.

9. రసాయనిక ఎరువులతోపాటు సేంద్రియ ఎరువులైన ఎముకలపొడి మొదలైనవానిని కూడా వ్యవసాయ శాఖవారు రైతులకు సరఫరా చేయవలసిందనీ, దేశంనుండి ఎముకలుగాని వానితో తయారయ్యే యితర పదార్థాలు గాని ఎగుమతి చేయకుండా నిషేధించవలసిందిగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరుచున్నారు.

10. పశ్చిమగోదావరిజిల్లా అభివృద్ధి నిమిత్తము ఈ క్రింది ప్రణాళికలను, రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

1. ఇప్పూరువద్ద గోదావరి నదిపై రిజర్వాయరు నిర్మాణం. 2 జల్లేరు, బయలేరు, పులివాగులపై రిజర్వాయర్లతో కూడిన ఎర్రకాలవ స్కీము. 3 ఎడవల్లివద్ద తిమ్మిలేటిపై రిజర్వాయరు నిర్మాణము. 4 కొల్లేటిముంపు నివారణ నిమిత్తము ఉప్పుటేరును వెడల్పుగాను, నిదానముగాను, లోతుగాను చేసే పథకంతో కూడిన సమగ్ర ప్రణాళికను అమలులోకి తెచ్చుట. 5. కొల్లేటికి సంబంధించిన ఉప్పుటేరు రెగ్యులేటరు ప్రణాళిక. 6. గోదావరి ఆనకట్ట షట్టర్ల ఎత్తు 3 అడుగులనుండి 6 అడుగులకు పెంచుట.

తిరుత్తని దేవస్థానం ధర్మకర్తల సంఘం

తిరుత్తణి, ఆగస్టు 16: కార్వేటినగరం ట్రస్టుఎస్టేటుకు చెందిన తిరుత్తని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వగైరా దేవస్థానముల ట్రస్టుబోర్డు సభ్యుల ప్రథమ సమావేశం ట్రస్టుబోర్డు అధ్యక్షులగు శ్రీ పి. గోపాలరెడ్డిగారు అధ్యక్షతన జరిగింది. ఈ ట్రస్టుబోర్డుకు చెందిన తిరుత్తణి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయము, తిరువాలంగాడు శ్రీ వటారణ్యస్వామి దేవాలయము, కరింబేకుడి శ్రీ నాథాధీశ్వరస్వామి దేవాలయము, నారాయణవనం శ్రీ కళ్యాణవేంకటేశ్వరస్వామి దేవాలయము, పెద్దనాగపూడి శ్రీ నాగలేశ్వరస్వామి దేవాలయము, మెమంబరము శ్రీ కోదండరామస్వామి దేవాలయము, కార్వేటినగరం శ్రీ వేణుగోపాలస్వామి, శ్రీ పదాశీ వేశ్వరస్వామి, శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయములు, మూవలంగోత్తనాథేశ్వరస్వామి దేవాలయము. అప్పలాయగుంట శ్రీ ప్రసన్నవేంకటేశ్వరస్వామి దేవాలయం, యోగిమల్లవరం శ్రీ పరాశరేశ్వరస్వామి దేవాలయముల స్థితిగతులనుగూర్చి చర్చించి సెలవాటీ బడ్జెటులను సమీక్షించారు.

శ్రీ వేణుముఖస్వామివారికి పండితోత్సవమును నిర్వహించుటకు, జాతీయ ప్రణాళిక ఋణమునకుగాను 15,000 రూపాయలను, తిరుత్తణి దేవస్థానం లైబ్రరి పుస్తకభాండాగారానికి మూడు వందల రూపాయల పుస్తకాలు కొనుగోలు చేయవలెనని తీర్మానించారు.

ఈవరకు ఈ ట్రస్టుబోర్డు అధ్యక్షులుగానుండి నిర్యాణమందిన శ్రీ మోదుగూరు మునిరత్నం నాయిడిగారిపట పానుతాపాన్ని ప్రకటిస్తూ ఒక తీర్మానం కూడా అంగీకరించారు.

ఆంధ్ర మోటారు విక్రేతల సంఘం

విజయవాడ, ఆగస్టు 18: ఆంధ్రరాష్ట్రంలో మోటారు విక్రేతలు, మొన్న స్వాతంత్ర్యోత్సవంనాడు ఎస్. ఎం. అబుల్ హక్ బదర్సు కంపెనీ ఆవరణలో సమావేశమైన ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకొన్నారు సమావేశానికి, ఇండియన్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు అభివృద్ధి సంఘసభ్యుడు ఆలిండియా మోటారు యూనియన్ కాంగ్రెసు సభ్యుడువగు వై. రామబ్రహ్మంగారు అధ్యక్షత వహించారు

శ్రీయం. సూర్యనారాయణ గారు సర్దార్ హరిభజన సింగ్ గారలు యీ సంఘ ఆవశ్యకతనుగురించి మాట్లాడారు. యీ సంఘ నిర్మాణానికి సంబంధించిన ప్రాథమికవిషయాలను పరిశీలించి పూర్తిచేయుటకు ఒక తాత్కాలిక సంఘం ఏర్పాటు చేయబడింది. సంఘ ప్రారంభోత్సవం అక్టోబరు 1 వ తేదీన జరుగుతుంది.

శ్రీ ఆంజనేయులు పంతులు గారి వందనాలతో సమావేశం ముగిసింది.

ముఖ్యమంత్రికి మద్రాస్ వస్త్రవ్యాపారస్థుల విజ్ఞప్తి

మదరాసు, ఆగస్టు 18: మదరాసు బట్టల వర్తకుల సంఘమువారు నిన్న సాయంత్రం సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడారు గారిని కలుసుకొని మదరాసు ప్రభుత్వం విధించిన పై విధింపదలచియున్న రూపాయకు అణా కొరకు అనవసరపు అమ్మకం పన్నును అంతరాష్ట్ర వ్యాపారం మీదనే యీ రాష్ట్రంలోకి వచ్చే విధ్యుక్తపుల మీద విక్రయపన్ను విధించుమనియు కోరినట్లు తెలుస్తున్నది. శ్రీ నాడారు గారు అనుకూలముగా సమాధానమిచ్చినట్లు తెలుస్తున్నది.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం

సెప్టెంబరు 2 న ప్రారంభోత్సవం

కర్నూలు, ఆగస్టు 19: శ్రీ వెంకటేశ్వర విశ్వకళాపరిషత్తుకు ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు సెప్టెంబరు 2 తేదీన ప్రారంభోత్సవం జరుపుతారని ఈ వేళ ఇక్కడ అధికారికంగా ప్రకటించబడింది.

పోస్టు జవానుల, లోయర్ గ్రేడ్ సిబ్బంది సభ

భీమవరం, ఆగస్టు 17: భీమవరం సబ్ ఆఫీసులో తంతులు, ఎక్స్‌ప్రెస్ ఉత్తరాలు పెంగటం దృష్ట్యా, ఒక టెలిగ్రామ్ బంట్రోతును ప్రత్యేకంగా నియమించి, మెసెంజర్లు శెలవు దినాలలో పనిచేసినందుకు వేతన సొమ్ము ఇవ్వాలనీ అఖిలభారత పోస్టు జవానులు, లోయర్ గ్రేడ్ సిబ్బంది పశ్చిమగోదావరి శాఖ సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు.

ఈ శాఖ సమావేశం స్థానిక వి. బి. ఎస్. మునిసిపల్ స్కూలులో 15 వ తేదీన బి. వి. రామారావుగారి అధ్యక్షతన జరిగింది.

మెయిల్ బస్సులు వేయబడిన పట్టణాలలో, మెయిల్ రన్నర్లకు లేగిన ఉద్యోగాలు ఇవ్వాలనీ, శెలవుల ఖాళీలలో పనిచేసే రిజర్వుపోస్టు జవానులను సబ్ డివిజన్‌లోనూ, తిరతిర కేంద్రాలలోనూ నిర్బంధ ఉంచాలనీ, అధికకాలం పనిచేసేవారికి అదనపు అలవెన్సులు ఇవ్వాలనీ, భీమవరం సబ్ ఆఫీసులో జట్టు పద్ధతి ప్రవేశపెట్టాలనీ ఏకగ్రీవంగా తీర్మానించారు.

జిల్లా సంఘ ఆర్గనైజింగ్ కార్యదర్శి, పళ్ళంరాజు, ఎస్. రామతాతయ్య, ఎస్. నారాయణరావు, కె కనకయ్య, ఎన్. అచ్యుతరామయ్య, వి. రామారావుగారలు మాట్లాడారు.

సభలు-సమావేశాలు

ఆంధ్రరాష్ట్ర హౌసింగ్ సొసైటీల మహాసభ గుంటూరులో ఈ నెల 22 వ తేదీన జరుగుతుంది వారిలాల గోపాలకృష్ణయ్యగారు సభను ప్రారంభిస్తారు. ఈశ్వరవాక వేణుగోపాల రెడ్డిగారు సభకు అధ్యక్షత వహిస్తారు. యోగూరి నాగేశ్వరరావుగారు పతాకావిష్కరణోత్సవం జరపుతారని సదరు సభల కన్వీనరు తెలుపుతున్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా వ్యవసాయాభివృద్ధి రైతుసంఘ కార్యవర్గ సమావేశం పాలకొల్లులో సంక్రాంతి ఉత్సవ సమాంతరం భీమవరంలో 25 వ తేదీన మధ్యాహ్నం 1 గంటకు జరుగుతుందని కార్యదర్శి వ్రాస్తున్నారు

రాయదుర్గంలో కార్తెంబరు 4, 5, తారీకులలో భైరవానితిప్ప ప్రాజెక్టు సమావేశము రాయదుర్గం కిల్లాడిదుర్గం తాలుకాల అభివృద్ధి సంఘంవారు జరుపుదురని అధ్యక్షులైన వేదూరు చంద్రకాంత నాయుడు తెలియచేయుచున్నారు.

భాపట్ల తాలూకా వివిధ రాజకీయ పక్షాలు యీ నెల 21-వ బాపట్లలో క్రీమతి కొండా పార్వతీదేవిగారి అధ్యక్షతన జరుగును.

రేడియో

శనివారం, ఆగస్టు 21

విజయవాడ

ఉ॥ 6-55 స్వాగతం 7 తెలుగు వా. 7-15 సుప్రభాత్ (బి) వలె 8 ఆంగ్లమున వా. మ॥ 1 (బి) వలె 1-30 (ఎ) వలె 1-40 హిందీలో వా. 1-50 తెలుగున వా. సా॥ 4 నవితావాణి 5-30 ఈదర నాగరాజు 6 ఉషియు కుశిలో పరిమళ 6-10 (బి) 6-15 ప్రాంతీయ వా. 6-25 స్థానిక ప్రకటనలు 6-30 గ్రామ కార్యక్రమం 7 తెలుగున వా. 7-15 లేతవిడాకులు (నాటిక) రచన: (విశ్వనాథ కవిరాజు) 7-30 బాలచరితిమ (భాష) నాటిక (సంస్కృతము) అనువాదం, నిర్వాణ-పింగళి లక్ష్మీకాంతం 8 ఈదర నాగరాజు 8-30 ఎం. ఎల్. వసంతకుమారి 9 ఆంగమున వా. 9.15 వీణపై రాగప్రస్తారము 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీ నుండి రిలే) శాస్త్రీయ సంగీతం-రాజకాంత జేశాయ్, గోపాలమిశ్రి-సారంగి 11 ప్రసారి సమాప్తి.

మద్రాస్ (ఎ)

ఉ॥ 6-55 స్వాగతం 7 వాద్య సమ్మేళనం 7-15 తమిళమున వా. 7-30 టి. కె గోవిందరావు 8 ఆంగ్లమున వా.

మ॥ 1 మహిళామండలి 1-30 (బి) 1 40 హిందీలో వా. 1-50 (బి) 2 తమిళమున వా. 2-10 (బి) వలె 2-15 పి. ఎస్. నైడు హిం 2-45 గాన మంజరి (బి)

సా॥ 4 (ఎ) వలె 5-30 వి. రాజగోపాలన (ఎ) 6 ఆంగ్లమున వా. 6-15 ప్రాంతీయ వా. (బి) 6-25 జ్ఞానం సంతోషం 7 ప్రసంగం (బి) 7-15 తమిళ వా. 7-30 ప్రసంగం (బి) 7.45 జంత్రి సమ్మేళనం 8 సంధ్యాగానం (బి) 8-15 కలకొండ రామనారాయణయ్యర్ 9 ఆంగ్ల వా. 9-15 తిరువత్తూర్ వెల్లమ్మాళ్ 10 పాశ్చాత్య సంగీతం (బి) 10-30 ప్రసారసమాప్తి

మద్రాస్ (బి)

ఉ॥ 7 తెలుగు వా. 7 15 (బి) 7-30 బాలానందం (నిర్వహణ) వ్యాపతి కామేశ్వరి. 8 ఆంగ్ల వా.

మ॥ 1 గీతమాలిక 1.30 ఆంగ్ల వా. 1-40 (బి) 1-50 తెలుగు వా. 2 వీణ-నిలయవిద్వాంసుడు. 2-15 పిల్లలకు.(బి)

సా॥ 4 పిల్లలకు (ఆం) 4-30 పాశ్చాత్యసంగీతం (బి) 5-30 ఎ వలె 6-15 ప్రాంతీయ వా. 6-25 లలితగీతం ఎం. కమలా చంద్రబాబు తెంపై బొమ్మలాట రచన: 'సత్యి' 6 30 (గ్రామ॥ కార్యక్రమం 7 తెలుగు వా. 7.15 లేతవిడాకు నాటిక (రచన: విశ్వనాథకవిరాజు) 7-30 శేషేంద్ర కావ్యములు: బారిస్టర్ పార్వతీశం (మొక్కపాటి నరసింహశాస్త్రి) (ప్రసంగము: శ్రీనివాసశర్మ) ఖణి 7-45 ఎ వలె 8 గోకులం: సంగీతనాటిక (తమిళం). 9 (ఎ) వలె, 9-15 మద్రాస్ సంస్థీభవృద్ధి (ప్రణాళికలు (ఆంగ్ప్రసంగం). 9 30 అఖిలభారత సంగీత కార్యక్రమం-శాస్త్రీయసంగీతం (ఢిల్లీ నుండి రిలే), 10 ప్రసారసమాప్తి.

హైదరాబాద్

ఉ॥ 6-55 సుప్రభాత్, 7 తెలుగున వా॥ 7-15 జి. కృష్ణమూర్తి, 7-45 కృష్ణభిజ5, 8 ఆంగ్లమున వా॥ 8-15 హిందీలో వా॥ 8-30 గీత్, 8-45 భజన్.

మ॥ 12-30 (బి), 12-50 మరాఠీలో వా॥ 1 మీరాజనార్దన్, 1-30 శతమానాల (బి), 1-50 తెలుగున వా॥.

సా॥ 5-30 శ్రీకృష్ణ (గోష్ఠి కార్యక్రమం), 6 కన్నడరూపకం, 6-30 గానమంజరి (బి), 6-40 స్థానిక వా॥ 6-45 భజన్‌గోష్ఠి, 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ, 7 45 కన్నడమున వా॥ 8 విజాపు సాగర్‌లో కమ్యూనిటీ ప్రాజెక్టులు (ఆంగ్లప్రసంగం) పాకిస్థాన్ ఆలీఖాన్, 8-15 గీత్, 8-30 కృష్ణజన్మ (హిందీలో రూపకం), 9 ఆంగ్లమున వా॥ 9-15 ఉర్దూలో వా॥ 9-30 ఆ॥ భా॥ సంగీత కార్యక్రమం (ఢిల్లీ రిలే), 11-30 ప్రసారసమాప్తి.

మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 19

బంగారు-వండి చేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-8 ఎక్సయిజుపన్ను సేల్సుటాక్సుతో సహా రు. 59 4.0

పెట్టుబాంగారం తులం రు. 89 10.0

మామూలు బంగారు రు. 88 5.0

వీరివండి తులం100కిరెడి రు. 157-8 0

చిల్లర ధర రు. 1-10 6

వేరుశెనగ

(581 పా॥ 1-8 ఎక్సయిజుపన్ను మెడిసిన్ సేల్సుటాక్సుతో సహా) రు. 113-117-0-0

వేరుశెనగనూనె ఎక్సు పెల్లర్ బిలో 8% (500పా.) రెడి చిల్లరధర రు. 230-0-0

టెంకాయనూనె (37½ పౌనులు)

అంబుమార్కు రు. 80-0. 9

ఎం. ఎస్. బ్రాండ్ డబ్బా 80 0 9

రాజా రు 29-4 9

ఆముదం

తిరుపత్తూరు (500 పా) రు 200-0-0

పందిదార

ప్యారీ (2 అందరు) 84-0-9

జపాన్ (66 పా) 24-10-9

జర్మనీ (223 పా) 81-12-9

పోలిష్ (226 పా) 82-0-9

బొంబాయిమార్కెట్

బొంబాయి, ఆగస్టు 19 ఇవాళ

బొంబాయి వండి బంగారు మార్కెట్

వండి (100 తు) 154-7.0

బంగారం (1 తు) 86 2.0

సావరిన్ 58 6-0

కలకత్తా మార్కెట్ ధరలు: 155-0.0 88-0-0; 58 0-0.



నేషనల్ ప్లాన్ సర్టిఫికేటు కొనండి.

ఫిలిప్స్

కొత్త ఆర్జెంటా ల్యాంపులు

లోపల తెల్లటి సిలికా పూత పూయబడినందున

- వెలుతురు అంతటా సమంగా ప్రసరిస్తుంది
- పలచని నీడ
- మిరుమిట్లు గొలపదు
- ప్రజ్వలమైన కాంతి

కొత్త ఫిలిప్స్ ఆర్జెంటా పెట్టెను చూడండి!

(40, 60, 100 వాట్సులలో దొరకగలవు)

(ఎ) నీలిఅక్షరాలు . వానివెనుక పసుపు పచ్చరంగు

(బి) పసుపు పచ్చగీతలు . వానివెనుక నీలిరంగు

(సి) పసుపు పచ్చఅక్షరాలు. వానివెనుక నీలిరంగు

(డి) నీలిగీతలు . వానివెనుక పసుపు పచ్చరంగు



FL 207 T6

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.